VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 07-07-2023 సంపుటి : 04 సంచిక : 268 పేజీలు : 8 వెల : రూ 3-00

## గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి



**కోర్టుల్లో కేసులను సమర్థంగా ఎదుర్కోవాలి**
**పేదలకు ఇళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు**
**టిడ్కో కాలనీల్లో వాణిజ్య సముదయాలు ఏర్పాటు**
**సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్ సరఫరాకు కృషి**
**గృహనిర్మాణ శాఖపై సమీక్షలో సిఎం జగన్ వెల్లడి**

అమరావతి,జూలై6: గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఎపి సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. గృహనిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు. జగనన్న కాలనీల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఇళ్ల నిర్మాణం ప్రగతిపై అధికారులు వివరాలు అందించారు. ఇప్పటివరకూ 4,24,220 ఇళ్లు పూర్తయ్యాయని, ఆగస్టు 1 నాటికి 5 లక్షల ఇళ్లు పూర్తవుతాయని అధికారులు వెల్లడించారు. ఈ సమావేశానికి మంత్రి జోగి రమేష్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. సీఆర్‌డీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణం పనులకు సంబంధించిన వివరాలను సీఎంకు అధికారులు తెలిపారు. 45,101 మంది ఆప్షన్ 3 ఎంపిక చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఇప్పటికే కాంట్రాక్టర్ల ఎంపిక కూడా పూర్తి అయిందని చెప్పారు. సీఆర్‌డీఏ ప్రాంతంలో పేదలకు ఇళ్ల నిర్మాణంపై పిటిషన్లు, కోర్టు విచారణలో అంశాన్ని అధికారులు ప్రస్తావించారు. పేదలకు ఇళ్లు రానివ్వకూడదని నిరంతరం అడ్డంకులు సృష్టిస్తున్నారని సీఎం అన్నారు. పేదవాళ్ల కడుపు కొట్టడానికి ఏకం అవుతున్నారని మండిపడ్డారు. పేదలకు ఇళ్లు రాకూడదన్నది వారి ఆలోచన అని.. గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు. దీనికోసం న్యాయపరమైన చర్యలన్నీ తీసుకోవాలని సూచించారు. ఇకపోతే రూఫ్ లెవల్, ఆ పైస్థాయిలో నిర్మాణంలో ఉన్న ఇళ్లు 5,68,517 కాగా, వివిధ స్థాయిల్లో 9,56,369 ఇళ్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ అర్థిక సంవత్సరంలో హౌసింగ్ కోసం రూ.2201 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. కాలనీలు పూర్తవుతున్నకొద్దీ అన్నిరకాలుగా కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాలని మరోమారు సీఎం జగన్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణవేగాన్ని ఇదే రీతిలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. కోర్టు కేసులు కారణంగా ఇళ్లస్థలాలు పంపిణీ నిలిచిపోయిన చోట ప్రత్యామ్నాయ భూముల సేకరణపై దృష్టి పెట్టాలని, ఈ పక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశం ఇచ్చారు. విశాఖలో ఇళ్ల నిర్మాణం నిర్దేశిత సమయంలోగా పూర్తికావాలని, ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్కడ పేదలకు నివాసం కల్పించడానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. డిసెంబరులోగా విశాఖలో ఇళ్లు పూర్తిచేయడానికి తగిన కార్యచరణ రూపొందించాలని, ఏం కావాలన్నా వెంటనే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జగన్ పునరుద్ఘాటించారు. కొత్తగా ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్నవారికి పట్టాలు ఇచ్చేందుకు భూములను సేకరించాలని ఆదేశించారు. దీనిపై కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్న సీఎం వీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. సీఆర్‌డీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణం పనులు, దీనికి సంబంధించిన అంశాలను సీఎంకు తెలిపిన అధికారులు. అందరితోనూ బ్యాంకు ఖాతాలు తెరిచే పక్రియ ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నీటి సరఫరా, అప్రోచ్ రోడ్లు, విద్యుత్ సరఫరా తదితర పనులపై దృష్టిపెట్టామని తెలిపారు. సీఆర్‌డీఏ ప్రాంతంలో పేదలకు ఇళ్ల నిర్మాణంపై పిటిషన్లు, కోర్టు విచారణలో అంశాన్ని ప్రస్తావించారు. టిడ్కో ఇళ్లపైనా సీఎం సమీక్ష చేశారు. ఇప్పటివరకూ 71,452 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించిన ప్రభుత్వం ఈనెలలో మరో 29,496 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించనున్నట్లు తెలిపింది. ఆగస్టులో 49,604 ఇళ్లు ఇస్తామన్న అధికారులు. 300 చదరపు అడుగులు ప్లాట్లను ఉచితంగా ప్రభుత్వం ఇస్తున్నందున మిగిలిన కేటగిరీల్లోని లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా దాదాపు రూ. 2వేల కోట్లు రుణాలుగా ఇప్పించామని అధికారులు తెలిపారు. టిడ్కో గృహ సముదాయాలను స్వయం సమృద్ధి దిశగా నడిపించాలని సీఎం ఆదేశం ఇచ్చారు. దీనికి సంబంధించి వివిధ ప్రతిపాదనలను పరిశీలించిన సీఎం.. వందల, వేల సంఖ్యలో గృహాలు ఈ కాలనీల్లో ఉంటున్నందున వారి అవసరాలను తీర్చేలా వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలిదశలో 15 టిడ్కో కాలనీల్లో ఇవి ఏర్పాటు కానున్నాయి. మహిళల ఆధ్వర్యంలో వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఏర్పాటు అయ్యేలా చూడాలన్నారు. దీనివల్ల అందుబాటు ధరలతో సరుకులు అక్కడి పేదలకూ అందుతాయని, అలాగే మహిళలకూ ఉపయోగం ఉంటుందన్నారు. అలాగే టిడ్కో గృహాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకూ సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## అరకొర పరిహారంతో రైతులతో పరిహాసం

**జగన్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ టిడిపి**
**నేడు కలెక్టరేట్ ముందు ధర్నాకు కాల్వ పిలుపు**



అనంతపురం,జూలై6 : అరకొర పంటనష్ట పరిహారమిచ్చి రాష్ట్ర సీఎం జగన్ రెడ్డి రైతుల జీవితాలతో పరిహాసమాడుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వ పంటల బీమా వివరాలు చూస్తే కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయన్నారు. రైతుగొంతు కొస్తున్న నయవంచక పాలనకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో ఈనెల 7న శుక్రవారం ఉదయం 10:30 గంటలకు అనంతపురం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులతోపాటు రైతులు పాల్గొనాలని కాల్వ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం ఆయన రైతులతో కలిసి రాయదుర్గంలోని టిడిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ..కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, పదులు, వందల రూపాయలను పంచడానికి ఏకంగా ముఖ్యమంత్రి ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి, హెలికాప్టరులో కళ్యాణదుర్గానికి రావడమేమిటని నిలదీశారు. పంటలు నష్టపోయిన రైతులను అవమానించడానికి జిల్లాకు వస్తున్నరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం జగన్ రైతులకు అడుగడుగునా అన్యాయం చేయడంతో పాటు బూటకపు మాటలతో కడుపు కొడుతున్నాడని మండిపడ్డారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా వాతావరణ బీమా కింద కేవలం రూ. 213 కోట్లు మంజూరైందన్నారు. 2017లో టిడిపి ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాకు దాదాపు రూ.1100 కోట్ల సహాయాన్ని అందించి ఆదుకుందని గుర్తు చేశారు. అయితే ఈసారి పంటలు నష్టపోయిన రైతులకు చాలా తక్కువ మొత్తం పరిహారంగా అందుతోందన్నారు. డీ.హీరేహాల్ మండలం, హులికల్లు గ్రామంలో 20 మంది రైతులకు కేవలం రూ.3,148 అందడం చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు.

## జేపీ నడ్డాను కలిసిన పురందేశ్వరి

న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఏపీ బీజేపీ నూతన అధ్యక్షురాలు పురందేశ్వరి గురువారం కలిశారు. ఏపీ బీజేపీ నూతన అధ్యక్షురాలిగా నియమించిన తర్వాత జేపీ నడ్డాను పురందేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు.తాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసిన విషయాన్ని పురందేశ్వరి ట్వీట్ చేశారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా నియమించినందుకు నడ్డాకు పురందేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషిచేస్తానని ఆమె వెల్లడించారు.



## ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్



అమరావతి,జూలై6: ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేరును సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. జమ్ముకశ్మీర్‌కు చెందిన ఆయన 2013లో జడ్జిగా నియామకమయ్యారు. సుదీర్ఘకాలంగా పనిచేసిన ఆయనను 2022లో బాంబే హైకోర్టు జడ్జిగా నియమించారు. ఈ యేడాది ఫిబ్రవరి 9న మణిపూర్ హైకోర్టు సీజేగా నియమిస్తు పేరును ప్రతిపాదించగా కేంద్రం ఇంకా ఆమోదం తెలుపులేదు. ఈ దశలో ఆ సిఫార్సును రద్దు చేస్తూ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను ఏపీ సీజేగా సిఫారుసు చేస్తూ కేంద్రం ఆమోదానికి పంపింది. కేంద్రంఈ సిఫారుసుకు ఆమోదం తెలుపవలసి ఉంది

## నిజాయితీ ఉంటే సవాళ్లు.. కాదు విచారణ జరిపించాలి

**అనిల్ కుమార్‌కు మాజీమంత్రి సోమిరెడ్డి ప్రతి సవాల్**




నెల్లూరు,జూలై6: ఎన్నికలకు ముందు చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించి భంగపడ్డారు... లోకేశ్ ఆరోపించిన వాటిపై మీ నిజాయితీని మీరు నిరూపించుకోండని మాజీమంత్రి అనిల్ కుమార్‌కు టిడిపి నేత చంద్రమోహన్ రెడ్డి సవాల్ చేశారు. టీడీపీ యువనేత నారా లోకేశ్‌కు ఎమ్మెల్యే అనిల్ కుమార్ సవాల్‌లు విసరడంపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ లోకేశ్‌ను ప్రమాణాలకు రమ్మంటు న్నారు. నీ ప్రమాణాలతో నువ్వు సచ్చీలుడివి అయిపోతావా... అనిల్... నువ్వు నిజాయితీపరుడివి అయితే సీబీఐ ఎంక్వైరీ వేయించుకోవాలి. మంత్రి కాకాణి, అనిల్ సీఎం దగ్గర సీబీఐ ఎంక్వైరీ కోరాలి. విచారణలో మీ నిజాయితీ ఏమిటో తేలుతుందని అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.నెల్లూరు రూరల్ మండలం కందమురు గ్రామ దళితుడి హత్య కేసుపై జాతీయ మానవ హక్కుల సంఘం కదిలిందని తెలిపారు. జనవరి 2023లో జిల్లా కలక్టర్, ఎస్పీలని సమాధానం కోరారని.. స్పందించక పోవడంతో ఆగస్ట్ 25 స్వయంగా హాజరు కావాలని సమన్లు జారీ చేసిందని చెప్పారు. టీడీపీ పోరాటం ఫలితంగా నారాయణ కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. ఎస్పై కరిముల్లపై ఫిర్యాదు ఉన్నా చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. నారాయణ హత్య కేసులో ఏ1గా మంత్రి కాకాణి, ఏ2గా ఎస్పీ, ఏ3గా పోస్టుమార్టం రిపోర్టు మార్చిన డాక్టర్‌ను చేర్చాలని డిమాండ్ చేశారు. ఆపదలో అండగా నిలిచినందుకు తనతో పాటు సుబ్బానాయుడు, బీద రవిచంద్రలపై క్రిమినల్ కేసులు పెట్టారన్నారు. ఏపీలో సీఆర్పీసీ పోయి వైసీపీసీ కోడ్ అమలు అవుతుందన్నారు. ఇద్దరు ముస్లింలని, ఒక దళితుడిని చంపిన ఎస్ఐని మంత్రి కాకాణి కాపాడుతూ తన దగ్గరే పెట్టుకున్నారని తెలిపారు. కావలిలో దళితుడు హత్య కారకులైన వారిని అరెస్ట్ చేసిన సీఐని ఎస్పీ ట్రాన్స్ఫర్ చేశాడు.

## ముందస్తు ఎన్నికల ప్రచారం విపక్షాల కుట్ర

**ఐదేళ్లూ సక్రమంగా పాలించడమే జగన్ లక్ష్యం**
**చివరి రోజు వరకు పాలన సాగించడం వైసిపి ధర్మం**
**ముందస్తు ప్రచారాలను కొట్టి పారేసిన సజ్జల**
**షర్మిల పార్టీ మార్పు వ్యవహారం వ్యక్తిగతమని వ్యాఖ్య**

అమరావతి,జూలై6): ముందస్తు ఎన్నికల ప్రచారాన్ని ప్రభుత్వ సలహాదారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొట్టి పారేశారు. అదంతా విపక్షాల ప్రచారం అన్నారు. ఐదేళ్ళ పాలనను పూర్తిగా సద్వినియోగం చేస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి క్లారిటీ ఇచ్చారు. ముందస్తుకు వెళ్ళే అవకాశాలు లేవని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ముందస్తు ఎన్నికలపై కొన్ని పార్టీలు, మీడియా సంస్థలు చేసేది హడావిడి మాత్రమేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తమకు సంబంధించిన వరకు ఐదేళ్లు, ఆఖరి రోజువరకు పూర్తిగా వినియోగించుకుంటామని ఆయన క్లారిటి ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి సమయం అవసరం ఉందని అన్నారు. అంతే కాదు తమ ప్రభుత్వ హయాంలో చేయాల్సిన చాలానే ఉన్నాయని ఆయన తెలిపారు. ముందస్తు అనే ప్రతిపాదన రావాల్సింది వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వైపు నుండి అన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. అయితే పవన్ ను ఒప్పించు కోవడానికే తెలుగుదేశం ముందస్తు ప్రచారం చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు.

## సీఎం జగన్‌తో పొంగులేటి భేటీ



**తాజా రాజకీయాల నేపథ్యంలో భేటీపై చర్చ**

అమరావతి,జూలై6: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయ్యారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పొంగులేటి గురువారం సీఎం జగన్‌ను కలిశారు. ఇటీవలే రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి సీఎం జగన్‌తో సమావేశం కావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. వైఎస్సార్‌టీపి అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్‌లో చేరికపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది. షర్మిల కాంగ్రెస్‌లో చేరుతారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఆయన ఏ అంశంపై కలిశారన్న దానిపై స్పష్టత లేదు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎం జగన్ కు సన్నిహితునిగా పేరు ఉంది. ఆయన రాజకీయరంగ ప్రవేశం వైఎస్ఆర్‌సీపీ ద్వారానే జరిగింది. ఆ పార్టీ తరపున మొదట ఖమ్మం ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అయితే అక్కడ ప్రాధాన్యం దక్కక పోవడంతో ఇటీవల రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనూహ్యంగా ఇప్పుడు జగన్ ను కలిసేందుకు తాడేపల్లికి రావడం రాజకీయవర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీతో పాటు ఆయన కుటుంబానికి చెందిన పలు కంపెనీలు ఏపీలో కాంట్రాక్టులు పొందాయి. కడపలో వరదల ధాటికి కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణ కాంట్రాక్ట్ కూడా పొంగులేటి కంపెనకే దక్కింది. రూ.660 కోట్లతో టెండర్ ఖరారైంది. గత నెలలోనే అధికారులు రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రాజెక్టు అంచనా వ్యయం కంటే... ఎక్కువ ధరకు టెండర్‌ను ఖరారు చేశారు. త్వరగానే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మైనింగ్ శాఖ? సీవరేజీ వసూలును ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించింది. రెండు, మూడు జిల్లాల్లో సీవరేజీ వసూలు చేసే కాంట్రాక్టులు కూడా పొంగులేటి కుటుంబానికి చెందిన కంపెనీలకే దక్కాయి. అలాగే ఏపీలో త్వరలోనే వ్యవసాయ మోటార్లు, నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించనున్నారు. ఇందుకు కోసం దక్షిణ, మధ్య డిస్కమ్‌లలో టెండర్లను ఖరారుచేశారు. రూ.4,592 కోట్ల విలువైన టెండర్లను రాఘవ కన్‌స్ట్రక్షన్స్, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీలకు అప్పగించినట్లుగా తెలుస్తోంది.

# సంపాదకీయం

శుక్రవారం 07-07-2023

## ఎన్‌డిఎలో మిత్రపక్షాలకు విలువేదీ?

పేరుకు ఎన్‌డిఎ ప్రభుత్వం అయినా పూర్తి మెజార్టీతో బిజెపికి ఉండడంతో బిజెపి చెప్పిందే చేస్తోంది..దాని మాటే సాగుతోంది. దీంతో మిత్రపక్షాలుగా ఉన్న కొన్ని పార్టీలు కేవలం నామమాత్రంగా ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. దీంతో మోడీ నిర్ణయాలను ప్రశ్నించలేక పోతున్నాయి. పార్లమెంటులో కూడా బిజెపిదే హవాగా సాగుతోంది. గతంలో ఎన్‌డిఎ పక్షాల సమావేశాలు..చర్చలు ఉండేవి. వాజ్‌పేయ్ హయాంలో అన్ని పక్షాలను కలుపుకుని పోయే అవకాశం ఉండేది. పార్టీలో కూడా చర్చలు ఉండేవి. కానీ ఇప్పుడా అవకాశం లేదు. దీనికి తాజాగా బిజెపి అధ్యక్షులు నియామకమే నిదర్శనం. తెలంగాణలో బండిని మార్చి, కిషన్ ర ఎడ్డికి పగ్గాలు అప్పగించడంలో ఎలాంటి పార్టీ ప్రయోజనాలు కనిపించడం లేదు. ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక పార్టీనేతలు అయోమయంలో పడ్డారు. పార్టీలోనూ, ప్రభుత్వంఓలనూ ఏకపక్ష నిర్ణయాలపై ఎవరిని అడగాలో ఎవరికీ తెలియదు. పూర్తి మెజార్టీతో నరేంద్రమోడీ అధికారం చేపట్టడమనేది ఎన్‌డిఎ పార్టీలకు సంకటంగా మారింది. సొంత పార్టీలోనూ ఆయనను ఎదరించేవారు కరువయ్యారు. దీంతో ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టిస్తు న్నారు. అయితే తనకు బలముందున్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు సమయం వచ్చినప్పుడు తమ నిర్ణయం తీసుకంటారని గుర్తించడం లేదు. అప్పుడు నష్టపోయేది మాత్రం బిజెపియే. దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. కానీ ఈ దేశంలో ఒక ఇమేజ్ ఉన్న పార్టీగా మరోమారు అధికారంలోకి వచ్చే అవకాశం బిజెపికి ఉండకపోవచ్చు. తెలంగాణలో దూకుడుగా పోతున్న పార్టీని ఎందుకు వెనక్కి లాగారా తెలియదు. పార్టీ పగ్గానలు బండి నుంచి ఎందుకు లాక్కున్నారన్నది బండికి కూడా తెలియదు. తనకెందుకు ఈబాధ్యతలు అప్పగిస్తున్నారో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా తెలియదు. ఇలా ఒంఎటద్దు పోకడలతో నడిస్తే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియం తృత్వ పోకడలు విడనాడకుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. తెలంగాణలో అధికార బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న క్రమంలో బండిని తప్పించడం వల్ల..ప్రజల్లో విశ్వాసం పోయింది. బిఆర్ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో అంతిమంగా మళ్లీ ప్రజలు కాంగ్రెస్‌ను వెతుక్కొంటారు. ఇప్పుడు వ్యతిరేకించే పార్టీలు మళ్లీ కాంగ్రెస్ పంచన చేరుతున్నాయని, వ్యక్తులు కూడా చేరుతారని గమనించాలి. పప్పు ముద్దంటూ రాహుల్ ను ఇంతకాలం విమర్శిస్తూ వచ్చిన నేతలకు కర్నాటక ఫలితాలు చెంపదెబ్బకొట్టి చూపాయి. ఈ ప్రమాదా లను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి పనిచేయడం లేదు. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్లనే ఇలా చేస్తున్నారని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి అసవరం లేదు. బీజేపీ మిత్రపక్షాలేవీ మనస్ఫూర్తిగా కలిసి నడవడం లేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై టీడీపీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా దానికి తగ్గట్లుగా పోరాటాలుకు దిగడం లేదు. అయినా మోడీని వ్యతిరేకించే పార్టీల్లో ఐక్యత వస్తోంది. ఇది కాంగ్రెస్‌కు వరం కానుంది. బీజేపీ వైఖరితో ఎన్డీయే పార్టీలది తలోదారి చూసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలకు అవకాశాలు దక్కడం లేదు. ఈ పరిస్థితులు చూస్తుంటే ఎన్నికలు సమీపించే నాటికి ఎన్డీఏ అన్నది ఉంటుంద...అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించే లక్ష్యంతో విపక్ష పార్టీలు జతకడుతున్నాయి. ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని, బీజేపీకి ఢిల్లీలోనూ, రాష్ట్రాల్లోనూ ఏ పార్టీ కూడా అండగా నిలిచే అవకాశాలు లేవని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే పూర్తి మెజార్టీతో ఉన్న కారణంగానే మోడీ ద్వయం తమ నిర్ణయాలపై వెనక్కి తగ్గడం లేదు. ఎన్‌డిఎ పక్షాలకు విలువ ఇవ్వడం లేదు. రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చలేదని తెలుగుదేశం,వైసిపి పైకి అసంతృప్తి వ్యక్తం చేసినా గగట్టిగా పోరాడే ధైర్యం చేయడం లేదు. విపక్షాలు ఏకతాటిపైకి వస్తే బీజేపీకి ఇప్పటికిప్పుడు వచ్చే ఇబ్బందులు ఉండకపోవచ్చు. కానీ వచ్చే ఎన్నికల్లో మాత్రం బిజెపికి తీరని నష్టం జరగవచ్చు. తెలంగాణ లో బిఆర్ఎస్ ఎన్‌డిఎలో లేకున్నా లోపాయకారిగా ఒప్పందంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే విభజన సమస్యలను ప్రస్తావిస్తూ పలుమార్లు కలసి విన్నవించినా కేంద్రం పట్టించుకోవడం లేదు. తాజా మార్పులతో తెలంగాణలో బిజెపికి పుట్టగతులు లేకుండా చేసుకునే ప్రయత్నం జరిగిందనే చెప్పాలి. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సున్నా చుట్టడం ఖాయం. ఏపీ విభజన జరిగినపుడు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటు వేదికపైనే వాగ్దానం చేశారు. దాన్ని అమలు చేయకపోవడం సరైనది కాదు. బీజేపీ సంకీర్ణధర్మాన్ని పాటించకుండా బెదరింపు ధోరణిలో ఉంటోంది. తెలంగాణతో పోలిస్తే ఎపిలో బిజెపికి ఈ మాత్రం కూడా బలం లేదు. మోడీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే దేశంలో బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు.

## జిఒ 58 కింద లబ్ధిదారులకు వెంటనే భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ కి వినతిఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ అమొయ్ కుమార్ తో గురువారం సమీక్షా సమావేశం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు, ఇందులో కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొని స్థానికంగా ఉన్న సమస్యలను కలెక్టర్ కి కునంకుశంగా వివరించి వినతి పత్రాలు అందించారు. ఇందులో భాగంగా ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికంగా ఉన్న పలువురు పేదలు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జిఒ 58 కింద లబ్ధిదారులుగా దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ కి వివరించారు. మునుపున్న కలెక్టర్ హరీష్ ఆ స్థలాలు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆధీనంలో ఉన్నందున క్రమబద్ధీకరణకు బ్రేక్ పడిందని తెలిపారు. ఇప్పుడు ఎయిర్ పోర్ట్ అథారిటీ వారు తమ హద్దులను క్షుణ్ణంగా నిర్ధారించారని, ఆ భూమి ఎయిర్ పోర్ట్ అథారిటీ వారికి సంబంధించింది కానందున, ఇందువలన జిఒ 58 ప్రకారం లబ్ధిదారులకు భూమి క్రమబద్ధీకరణ చేసి కన్వేయన్స్ డీడ్ జారీ చేయాలని కలెక్టర్ నీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కోరడం జరిగింది. విషయంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే స్థానిక ఎమ్మార్వో కి తగ్గిన చర్యలతో కూడిన సర్వే చేసి నివేదిక సమర్పించాలని ఆదేశాలను జారీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలచే ఎన్నుకోబడి, పేదల కొరకైనా ప్రభుత్వమని సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్ మరియు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిరంతరం పేదల అభ్యునతి కొరకై అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.

## ప్రణాళికా బద్ధంగా గ్రామాల అభివృద్ధి

**పారిశద్ధ్యం, పచ్చదనానికి ప్రత్యేక శ్రద్ధ**
**వర్షాలు పడితే హరితహారం జోరు: మంత్రి**



హైదరాబాద్,జూలై6: తెలంగాణలో చేపట్టిన పల్లెపట్టణ ప్రగతి కార్యక్రమాలతో మంచిఫలితాలు కానవస్తున్నాయి. ఇప్పటికే అనేక గ్రామాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు అంతా కలసి పాల్గొన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, హరితహారం కింద మొక్కలు నాటడం జరిగింది. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాల్లో మార్పులకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది. పచ్చదనం, పరిశుభ్రతతో వెల్లివెరిసేలా కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇప్పటికే వర్షాలు పడివుంటే హరితహారం జోరుగా సాగేదని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పల్లెలు, పట్టణాలు పచ్చదనం, పరిశుభ్రతతో వెల్లివిరియడమే తమ ప్రాధాన్యమని సిఎం కెసిఆర్ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అదే మనకు అత్యంత ముఖ్యమైన పని అన్నారు. ఒక టీమ్‌లాగా అధికార యంత్రాంగం పనిచేయాలన్నదే సిఎం కెసిఆర్ ఆకాంక్షగా ఉంది. కొత్త జిల్లాలు, కొత్త డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం ద్వారా పరిపాలనా వికేంద్రీకరణ జరిగింది. అలాగే పల్లెల అభివృద్ధికి నిధుల కొరత సమస్య కాకుండా ప్రతి నెలా ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తున్నారు. అలాగే చెత్త నిర్వహణకు ప్రతీ గ్రామంలో ట్రాక్టర్లను సమకూర్చుకునే అవకాశం కల్పించారు. ఇక విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకునే అధికారం కలెక్టర్లకు ఇచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత సాధించడం లక్ష్యంగా ఇప్పటి వరకు నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం నిరంతరం సాగాలని ఆదేశించారు. విరివిగా మొక్కలు పెంచడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత వెల్లివిరియాలని, మురికి గుంటలు, చెత్తా చెదారం తొలగించాలన్నారు. అభివృద్ధిని అనుకున్న కోణంతో ముందుకు తీసుకుని వెళ్లడమే సిఎం కెసిఆర్ లక్ష్యం అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలనా సంస్కరణలను వేగవంతం చేయడంతో పాటు, గ్రామాలను,పట్టణాలను అభివృద్ధి పట్టాలకు ఎక్కించేందుకు సిఎం కెసిఆర్ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నారు. పల్లెలు,పట్టణాల అభివృద్ధి పనులను ప్రత్యేకంగా కేటాయించారు. అలాగే జిల్లా స్థాయిలో అభివృద్ధి నమూనా ఒకేలా ఉండేలా దిశానిర్దేశం చేశారు. ఎవరికి వారు తమ సొంత మోడళ్లను ప్రవేశ పెట్టి ముందుకు పోకుండా తెలంగాణ బ్రాండ్ మేరకు ముందుకు సాగేలా సిఎం కెసిఆర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. దేశంలో అన్నిరంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన నిరంతరంగా విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా నిలబడింది. మిషన్ భగీరథ పథకం వల్ల ప్రజల తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కార మవుతోంది. గతంలో వేసవి వచ్చిందంటే ఎక్కడ చూసినా ప్రజలు మంచినీటికి అవస్థలు పడేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలా తక్కువ వ్యవధిలోనే అనేక రంగాల్లో అద్భుత ప్రగతి సాధించారు. సంక్షేమ రంగంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచింది. ఇకపోతే వ్యవసాయ పరంగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. భారీ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం వల్ల సాగునీటి వసతి ఏర్పడుతున్నది.

## రుణంపైనే ఆధారపడ్డ రైతన్నల సేద్యం

**తీరుతో సకాలంలో అందని రుణాలు**

నిజామాబాద్,జూలై6: పంటరుణాల పంపిణీలో జగిత్యాల జిల్లాలో కనీసం 50శాతం మంది రైతులకు కూడా చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పంటరుణ పరిమితి అమలు లేకపోగా కిసాన్‌క్రెడిట్ కార్డులు ఊసేలేదు. నిబంధనల ప్రకారం పంటరుణం తీసుకునే ప్రతిరైతుకు కిసాన్‌క్రెడిట్ కార్డును ఇవ్వాలి. రైతు ఖాతాలో బ్యాంకర్లు రుణం నిధులను జమచేసిన తరువాత రైతు వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాలి. రైతుకు ఒకేసారి నిధులు అవసరం ఉండవు. పంట సాగునుంచి చివరి వరకు దఫాలుగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఖాతాలో నుంచి కార్డుద్వారా అవసరం ఉన్నపుడు తీసుకుని తిరిగి ఖాతాలో జమచేసే వీలుండాలి. దీనివల్ల రైతులకు ఎప్పుడూ నిధులు అందుబాటులో ఉంటాయి, వడ్డీ తగ్గుతుంది. పంటకా లంలోనైనా తమకు పంటరుణాలు దక్కుతాయని అన్నదాతలు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉండగా వీరికి ప్రభుత్వం అందించే పంటరుణాలే ఆధారం కానున్నాయి. గతకొన్ని సీజన్లుగా పంటరుణాల పంపిణీ లక్ష్యానికి దూరంగానే నిలిచిపోతుండగా కౌలు రైతులకు సైతం పంటరుణాల పంపిణీ దరిచేరడం లేదు. రైతులకు ఒకేసారి రుణమొత్తాన్ని చెల్లించి ఒకేసారి వసూలు చేస్తున్నారు. మరోవైపు పంటరుణ పరిమితి ఒక్కో పంటకు ఒక్కో రకంగా ఉంటున్నా ఈ పరిమి తి మేరకు ఇవ్వడం లేదు. జిల్లాలో జాతీయ, గ్రామీణ, సహకార బ్యాంకులుండగా వీటిద్వారా రైతులకు రుణాలను అందిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో పంటరుణాల మంజూరు, రెన్యూవల్స్ రైతులకు తలకుమించిన భారంగా మారుతోంది. మరోవైపు జిల్లాలో కౌలురైతులుంటారు కాబట్టి వీరికికూడా వచ్చే వానాకాలం పంటరుణాన్ని దరిచేర్చేలా చర్యలు ఉండాలి. కనీసం వచ్చే పంటకాలంలోనయినా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసినపుడే రైతులకు పంటరుణాల పంపిణీ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు పంట రుణంతో పాటుగా స్వల్ప, ధీర్ఘకాలిక, భూమి అభివృద్ధి, బావుల తవ్వకం, మోటార్లు, పైపులైన్లకు కూడా రుణాలను మంజూరివ్వాల్సి ఉంటుంది.

## పశ్చిమగోదావరిలో విషాదం

**విద్యుత్ తీగలు తాకి ఇద్దరు జాలర్ల మృతి**

భీమవరం,జూలై6: పశ్చిమ గోదావరి జిల్లాలో విషాదంనెలకొంది. జిల్లాలోని మొగల్తూరు మండలం మొళ్లపర్రులో ఇద్దరు జాలరులు చేపల వేటకు వెళ్తుండగా మార్గమధ్యలో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామానికి చెందిన నారాయణ (59), వెంకటేశ్వర్లు (56) అనే ఇద్దరు గురువారం సమీపంలోని చెరువులో చేపల వేటకు ఇంటి నుంచి బయలు దేరారు.

## మట్టలదాడ్డి అగ్నిప్రమాద బాధితులను పరామర్శించి 10 వేల రూపాయిలు ఆర్థిక సాయం చేసిన ..వంటిపల్లి పాపారావు





డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం.అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త. మురళి కృష్ణ రైస్ మిల్ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు మండలం పరిధిలోని దేవరపల్లి గ్రామ శివారు మట్టలదొడ్డిలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన విత్తనాల వీరభద్రాన్ని గురువారం నాడు వంటిపల్లి పాపారావు పరామర్శించి ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు రెండు దుపట్ల రెండుచీరలతో పాటుగా 10, వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన వెన్నంటే ఉంటానన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి ఎవరికి తోచిన సహాయం వారు అందించాలని పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలి

**డిఈవోకు మెమోరాండం ఇచ్చిన టియూడబ్ల్యూజె (టిజెఎఫ్)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు గత సంవత్సరం ఇచ్చిన విద్యాసంస్థలలో ఫీజులో 50 శాతం రాయితీని ఇవ్వాలని జారీచేసిన సర్క్యులర్ ను ఈ ఏడాది కూడా ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితిని ఇవ్వాలంటూ సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా విద్యాశాఖధికారి సోమశేఖరా శర్మని గురువారం టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వంకంగా కలిసి మెమోరాండంను అందచేయటం జరిగింది. దీనికి డిఈవో స్పందిస్తూ

రెండు రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ప్రైవేటు పాఠశాలకు సర్క్యులర్ జారీ చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. డిఈవోని కలిసిన వారిలో టిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహమ్మద్, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, టెంజు ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వి నరసింహారావు, సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కృష్ణం రాజు, స్మాల్ పేపర్స్ ప్రధాన కార్యదర్శి అఫ్జల్ పఠాన్, క్రాంతి, రాజకుమార్, సురేష్, చిరంజీవి, రహీం తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ



భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాల పిల్లల కేంద్రం "భవిత"లో గురువారం ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపిస్ట్ జి.రూతమ్మ ఫిజియోథెరపీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎం.జ్యోతిరాణి, భవిత కేంద్రం టీచర్లు జానకి, స్వప్న, కేర్ టేకర్ రాధిక, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తెలంగాణపై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి

హైదరాబాద్, జూలై 6, (న్యూస్ పల్స్) వచ్చే అసెంబ్లీ ఎన్నికలు చావో రేవో అన్నట్టుగా భావిస్తోంది తెలంగాణ కాంగ్రెస్. ఈసారి రాష్ట్రంలో ఉనికి చాటుకోకుంటే? ఇక దుకాణం కట్టేసుకోవాల్సిందేనన్నంత కసి, భయం కలగలిసి ఉన్నాయట ఆ పార్టీ నేతల్లో. రాష్ట్ర నాయకుల సంగతి పక్కన పెడితే? అధిష్టానమే ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నట్టు తెలిసింది. అంతర్గత కుమ్ములాటలతో ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యర్థులకు ఛాన్స్ ఇవ్వకూడదన్న పట్టుదలగా వ్యూహ రచన జరుగుతోందట. పార్టీకి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, ఇలాంటి అవకాశాన్ని చేజార్చుకోకూడదనుకుంటూ? నౌ ఆర్ నెవర్ అంటున్నారట పార్టీ పెద్దలు. అందుకనే? సోనియా, రాహుల్, ప్రియాంక.. ఇలా అంతా ఇప్పుడు తెలంగాణ మీద ఫోకస్ పెట్టారట. మరీ ముఖ్యంగా పొలిటికల్ వీఆర్ఎస్ తీసుకున్న సోనియా కూడా ఈ విషయంలో చాలా పర్టిక్యులర్‌గా ఉన్నట్టు తెలిసింది. ఖమ్మం బహిరంగ సభ జరిగిన రోజున ఆమె వ్యవహారశైలి గురించి తర్వాత తెలుసుకున్న టి కాంగ్రెస్ నేతలు అవాక్కయ్యారట.ఖమ్మం సభ జరుగుతున్న తీరును సోనియా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ? స్వయంగా పర్యవేక్షించారట. సభ మీద పోలీసుల ఆంక్షలు, వచ్చేవారిపై నియంత్రణ గురించి తెలుసుకున్న సోనియాగాంధీ?. నాలుగైదు సార్లు రాహుల్ సెక్యూరిటీ అధికారుకి ఫోన్ చేసి ఆరా తీశారట. సభ దగ్గర ఎవరెవరు ఉన్నారు..? ఏం జరుగుతోంది? జన సమీకరణ?లాంటి అంశాలపై ఆమె వాకబు చేసినట్టు తెలుసుకున్న కొంత మంది సీనియర్ నేతలు అవాక్కయ్యారట. మేడమే నేరుగా ఫోకస్ పెట్టడం ఏంటి? ఆ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారంటే?.అధిష్టానం ఎంత సీరియస్‌గా తెలంగాణ మీద ఫోకస్ పెట్టిందో అర్థం అవుతోందంటున్నారు. అటు చేరికలపై కూడా నేరుగా అధిష్టానమే దృష్టిసారిస్తోంది. పార్టీ చేయించుకుంటున్న సర్వేల ఆధారంగానే చేరికల లెక్కలు ఉన్నట్టు తెలిసింది. ఎత్తుగడలకు సంబంధించిన ఆదేశాలన్నీ?.ఢిల్లీ నుంచే వస్తున్నాయని అంటున్నారు. అంటే? ఎట్నుంచి ఎటు చూసినా? ఏ అవకాశాన్ని మిస్ అవకుండా జాగ్రత్తలు తీసుకుని ప్లాన్ చేయాలన్న దిశగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ అధిష్టానం. ఖమ్మంలాంటి సభల్ని వీలైనంత ఎక్కువగా పెట్టాలన్న ఆలోచన కూడా మొదలైందట. అలాగే ఎన్నికలలోపు రాహుల్ బహిరంగ సభలు ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒకటి పెడితే ఎలా ఉంటుందన్న ఆలోచన కూడా పార్టీ హైకమాండ్‌కు ఉన్నట్టు తెలిసింది.ఖమ్మం సభపై రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. సభ ముగిశాక విజయవాడ వెళ్తూ?. దారిలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి థాక్రే తో తెలంగాణపై చర్చించారట రాహుల్. ఖమ్మం లాంటి సభలు జిల్లాకు ఒకటి నిర్వహించేలా ప్లాన్ చేయాలని సూచించారట. పాలమూరు జిల్లా సభను కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని చెప్పినట్టు తెలిసింది. జూపల్లి చేరిక సభకు ప్రియాంక వస్తున్నందున ఖమ్మం తరహాలో సభను నిర్వహించాలని అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. పాలమూరు సభ తేదీ ఖరారవకున్నా? ఈనెల 20న నిర్వహించవచ్చని ప్రాథమిక సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లా సభ అయ్యాక పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ మీటింగ్ పెట్టే అవకాశం ఉంది. మొత్తంగా వరుస సభలు..సమావేశాలతో టి కాంగ్రెస్‌లో జోష్ నింపే పనిలో పడింది పార్టీ అధిష్టానం. ఆ ప్రణాళికలు ఏ మేరకు వర్కౌట్ అవుతాయో, రాష్ట్ర నాయకులు ఎంత వరకు సఖ్యతగా కలిసి పనిచేస్తారో చూడాలి.

# టెక్కలి సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు హనుమంత నాయుడుపేట లబ్ధిదారులు ధర్నా

టెక్కలి సంతబొమ్మాలి మండలం హనుమంత నాయుడుపేట వాసులు పట్టాలు ఇచ్చారు ఇంటి స్థలాలు ఇవ్వలేదు. పేదవాడి గోడు వినిపించుకోని ప్రజాప్రతినిధులు. పట్టించుకోని హౌసింగ్ అధికారులని బాధితులు పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతీ పేద వాడికి సొంతింటి కల నెరవేరాలని పేదప్రజల కు ఇంటి స్థలాలు ఇచ్చిన కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న విషయం కొనసాగుతుంది, అయితే సంతబొమ్మాలి మండల జడ్పిటిసి పాల వసంతరెడ్డి, హనుమంత నాయుడుపేట సర్పంచ్ ప్రతినిధి పాల మహేష్ అధికారిక హుకుమ్ తో పేద ప్రజలకు ఉండాల్సిన సంక్షేమ పథకాలు నీరుగారి పోతున్నాయి అనే విమర్శలు సంతబొమ్మాళి మండలం లో గట్టిగా వినిపిస్తోంది. హనుమంతు నాయుడుపేట గ్రామస్తులకు సుమా రు 20 మంది పేదలకు పట్టాలు ఇచ్చి మూడేళ్లు. పూర్తి.యినప్పటికీ నేటికీ ఇంటి స్థలాలు చూపక పోవడం , హౌసింగ్ అధికారులు నిర్లక్ష్య వైఖరి అద్దం పట్టేలా కనిపిస్తుంది . అయితే ఈ పేదప్రజల కు ఇచ్చిన స్థలంపై అటు రెవెన్యూ అధికారులు ,ఇటు హౌసింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని పేదప్రజల కు న్యాయం చేయడంలేదు అని లబ్ధి దారులు తమ ఆవేదనవ్యక్తంచేస్తున్నారు .ప్రజలకు న్యాయం జరగక పోయినపుడు జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరు తో ప్రత్యేక కార్యక్రమాలు ఎందుకు నిర్వహించాలని, గ్రామంలో పేదలు తమ ఆ వేదన వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికైనా ఇండ్లస్థలాలు ఇచ్చి తమకు ఆదుకోవాలని ఇండ్లస్థలాలు పట్టాలు పొందిన లబ్ధి దారులు, గ్రామస్థులు టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిని వినతిపత్రం అందజేశారు దీనిపై రాహుల్ కుమార్ రెడ్డి స్పందించి మా అందరికి న్యాయం చేయాలని కోరారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి కృషి

**ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త**

**వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నదానం**

హైదరాబాద్, జూలై 6, (న్యూస్ పల్స్) ఎల్ బి నగర్ శ్రవణా నక్షత్రం సందర్భంగా న్యూ గడ్డిఅన్నారంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త మాట్లాడుతూ న్యూ గడ్డిఅన్నారంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతినెలా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తను దేవాలయ నిర్వాహకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ శ్యాంసుందర్, సంపత్, యాదయ్య, రాచూరి శ్రీనివాస్, రఘు, జయశంకర్ రెడ్డి, చలపతి శ్రీనివాస్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చెట్టుకు పుట్టిన రోజు వేడుక చేసిన మంత్రి వేముల

**గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేసిన మంత్రి**

**కేసిఆర్ వల్ల రాష్ట్రంలో పచ్చదనం పెరిగింది**

**హరితహారం గొప్ప కార్యక్రమం**

**చెట్లను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత**

**- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



వేల్పూర్ జూలై 6, (న్యూస్ పల్స్)సరిగ్గా 8 సంవత్సరాల క్రితం (6-7-2015) వ తేదీన మొదటి విడత హరిత హారం లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వేల్పూర్ మండల కేంద్రంలోని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి ఆవరణలో నాటిన మొక్క నేడు 8 సంవత్సరాలు పూర్తి చేసుకొని 9 వ సంవత్సరం లోకి అడుగిడిన సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రజలు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి చెట్టుకు పుట్టిన రోజు వేడుకలు జరిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన హరిత హారం కార్యక్రమం చాలా గొప్ప నిర్ణయం అని అన్నారు. ఇది ఓట్ల కోసం చేసేది కాదని భావి తరాల భవిష్యత్తు కోసం చేపట్టిన కార్యక్రమం అని వెల్లడించారు. ప్రపంచం మొత్తం అడవుల శాతం తగ్గిపోతుంటే మన తెలంగాణ లో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చర్యల వల్ల 7.7 శాతం అడవులు పెరిగాయి అని తెలిపారు. మొక్కలు సంరక్షించడం నాటడం మన అందరి బాధ్యత అని మంత్రి గుర్తు చేశారు.. మొక్కలు నాటడం వలన సకాలంలో వర్షాలు కురుస్తాయని మంత్రి పేర్కొన్నారు..

# సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్.. ప్రభుత్వం ఉత్తర్వులు




హైదరాబాద్ : ఎంబీబీఎస్ చదవాలనుకునే సింగరేణి ఉద్యోగుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రామగుండం మెడికల్ కాలేజీలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.రామగుండం మెడికల్ కాలేజీలో మొత్తం 150 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, 23 సీట్లు ఆల్ ఇండియా కోటాకి వెళ్తాయి. మిగతా 127 సీట్లలో 5 శాతం రిజర్వేషన్ ప్రకారం, అంటే 7 సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు కేటాయించడం జరిగింది. నీట్ మెరిట్ ప్రకారం భర్తీ చేసే ఈ సీట్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పరిగణలోకి తీసుకుంటారు. సింగరేణి ఉద్యోగుల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న సీఎం కేసీఆర్, ఈ మేరకు వారి పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పించారు. ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సింగరేణి ఉద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దుమారం రేపుతున్న నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు..




కాఠ్మాండు: నేపాల్ ప్రధాని పుష్ప కమాల్ దాహల్ ప్రచండ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆ దేశంలో దుమారం రేపుతున్నాయి. తనను ప్రధానిగా చేసేందుకు గతంలో భారత్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త ప్రయత్నాలు చేసినట్లు ప్రచండ అన్నారు. ఆ వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తప్పుపట్టాయి. ప్రధాని ప్రచండ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.నేపాల్‌లో ఉన్న వ్యాపారవేత్త సర్దార్ ప్రీతమ్ సింగ్ .. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ప్రయత్నించినట్లు ప్రచండ తెలిపారు. ఓ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి అనేక సార్లు వెళ్లారని, ఆ తర్వాత కాఠ్మాండులో కూడా అనేక మీటింగ్‌లు పెట్టారని ప్రపంచ తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నేపాల్‌లో విమర్శలు వస్తున్నాయి.ప్రధాన ప్రతిపక్ష కమ్యూనిస్టు పార్టీ బుధవారం జాతీయ అసెంబ్లీ సమావేశాలను అడ్డుకున్నది. ప్రధాని ప్రచండ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ప్రధాని వ్యాఖ్యలు దేశ స్వాతంత్ర్యాన్ని, హుందాతనాన్ని, రాజ్యాంగాన్ని, పార్లమెంట్‌ను ఖూనీ చేసినట్లు ఉందని విపక్షాలు ఆరోపించాయి. న్యూఢిల్లీ నియమించిన ప్రధాని మాకు వద్దు అంటూ ప్రతిపక్షం నినాదాలు చేసింది. ఇవాళ కూడా ఇదే అంశంపై ఉభయసభలు వాయిదాపడ్డాయి.

# కర్ణాటకలో రూ. 2.5 లక్షల విలువ చేసే టమాటా చోరీ.. కేసు నమోదు



బెంగళూరు : దేశ వ్యాప్తంగా టమాటా రేట్లు భగభగ మండిపోతున్న సంగతి తెలిసిందే. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రేటు ఉంది. కిలో టమాటా ధర రూ. 120 నుంచి రూ. 180 దాకా పలుకుతోంది. ఈ నేపథ్యంలో టమాటా పండించే రైతులు తమ పంటలకు పటిష్టమైన పహారా ఏర్పాటు చేసుకున్నారు. అయినప్పటికీ దొంగలు మాత్రం దోచుకుంటున్నారు. కర్ణాటకలో రూ. 2.5 లక్షల విలువ చేసే టమాటాను దొంగలు చోరీ చేశారు.వివరాల్లోకి వెళ్తే.. హసన్ జిల్లా పరిధిలోని గోని సోమనహళ్లి గ్రామానికి చెందిన మహిళా రైతు ధరణి.. తనకున్న రెండు ఎకరాల పొలంలో టమాటా పంటను వేసింది. కాపు కూడా బాగా కాసింది. ప్రస్తుతం కర్ణాటకలో కిలో టమాటా ధర రూ. 120 పైనే పలుకుతోంది. దీంతో తమకు కాసుల వర్షం కురిసినట్టే అనుకుని ధరణి భావించింది. రేపోమాపో టమాటాను తెంచి, బెంగళూరుకు తరలించాలని ఆమె ప్లాన్ చేసుకుంది. కానీ మంగళవారం రాత్రే టమాటా తోటలో దొంగలు పడ్డారు. 50 నుంచి 60 బ్యాగుల టమాటాను దొంగిలించారు. ఈ టమాటా విలువ రూ. 2.5 లక్షలు ఉంటుందని మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేసింది. మిగతా పంటను నాశనం చేశారని ఆమె తెలిపింది. బాధితురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అమృత్ భారత్ పథకం కింద ఇచ్ఛాపురం రైల్వే పనులు

ఇచ్ఛాపురంజూలై 6, (న్యూస్ పల్స్) సోంపేట, జాడుపూడి, మందస రైల్వే స్టేషన్ల లను రైల్వే అధికారులతో కలిసి ఎంపి రామ్మోహన్ నాయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గంలో నున్న ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ ను డిఆర్ ఎం రింకేష్ రాయ్, కలిసి పరిశీలించామన్నారు. పలాస రైల్వే స్టేషన్ ను అభివృద్ధిచేయాలని డిఆర్ఎం కు వివరించి గట్టిగా డిమాండ్ చేశామన్నారు. అమృత భారత్ పథకం క్రింద పలాస రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసి అందంగా తీర్చి దిద్దుతామన్నారు. పలాసలో నర్సిపురం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మూసి వేయడం వలన సుమారు 5000 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని డిఆర్ఎం దృష్టిలో పెట్టి పరిష్కరించమని గట్టిగా చెప్పమన్నారు. 30 రోజుల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి రీకన్ స్ట్రక్షన్ పనులు చేపడతామని డిఆర్ఎం హామీ ఇచ్చారని ఎంపి వెల్లడించారు. డిల్లీ వెళ్లేటప్పుడు రైల్వే సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించి రైల్వేకు సంబంధించినంత వరకు బాధ్యత తీసుకుంటానని చెప్పారు. మందసలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం రూ. 50 లక్షలు మంజూరు చేయించామని తెలిపారు. తాళభద్ర ఎల్ సి గేటు దగ్గర గంటల కొద్దీ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు కు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, సోంపేట, జడుపూడి, మందస రైల్వే స్టేషన్ లలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.విశాఖ పట్నం నుంచి పలాస వరకు వెళ్తున్న మెము రైలు ను ప్రజల అభ్యర్ధన మేరకు ఇచ్ఛాపురం వరకు పొడిగిస్తామని ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఖుర్దా డివిజన్ అధికారులు అభిషేక్, గిరీష్ నాయర్, ఎంపీ రామ్మోహన్ నాయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు. శిరీష, జిల్లా నాయకులు పలాస నియోజకవర్గం టీడీపీ ముఖ్య నాయకులు టీడీపీ శ్రేణులు, యువత, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మొగల్తూరు మండలంలో విషాదం..కరెంట్ షాక్‌తో ఇద్దరు జాలరులు మృతి



అమరావతి : పశ్చిమ గోదావరి జిల్లాలో విషాదంనెలకొంది . జిల్లాలోని మొగల్తూరు మండలం మోళ్లపర్రులో ఇద్దరు జాలరులుచేపల వేటకు వెళ్తుండగా మార్గమధ్యలో విద్యుత్ తీగలుతగిలి అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామానికి చెందిన నారాయణ మృతి (59), వెంకటేశ్వర్లు (56) అనే ఇద్దరు గురువారం సమీపంలోని చెరువులో చేపల వేటకు ఇంటి నుంచి బయలు దేరారు.కొద్దిదూరంలో విద్యుత్ తీగలుతెగి పడి ఉండడాన్ని గమనించకపోవడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ కు గురై మృతి చెందారు. స్థానికుల సమాచారంతో విద్యుత్ సిబ్బంది కరెంట్‌ను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఎస్సారెస్పీ వరద కాలువ కు చేరుకున్న కాళేశ్వరం జలాలు

నిజామాబాద్ జూలై 6, (న్యూస్ పల్స్)బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం ఉప్లూర్ వద్ద కాళేశ్వరం జలాలకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పూజలు చేసారు. ఈ కార్యక్రమానికి రైతులు భారీగా తరలి వచ్చారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కల నెర వెరిన రోజు ఇది. ఎప్పటికైనా..తెలంగాణ రైతులతో పాటు దేశ రైతాంగానికి కేసీఆరే శ్రీరామ రక్ష. కలలో కూడా ఊహించలేదు గోదారమ్మ ఎదురు ఎక్కుతదని. సీఎం కేసీఆర్ కి రైతుల పక్షాన ధన్యవాదాలు. నా హయం లో ఎస్సారెస్పీ పునర్జీవం పనులు పూర్తి అవటం నా అదృష్టం గా భావిస్తున్న. 2001 లో ఇచ్చిన మాట నిల బెట్టుకొని రైతుల గుండెల్లో చిరస్మనియ స్థానం సంపాదించారు సీఎం కేసీఆర్.. 300 కిలో మీటర్ లు రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తరలించడం చాలా గొప్ప విషయం.. ఇక వర్షాలతో సంబంధం లేకుండా సంవత్సరం పొడువునా రైతులకు సాగు నీరు అందుతుందని అన్నారు.కాళేశ్వరం తో కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే ప్రతి పక్షాలు బురద జల్లే పరయత్నం చేస్తున్నాయి. 90 వేల కోట్ల తో పనులు జరిగితే లక్ష కోట్ల అవినీతి జరిగింది అనటం హాస్యాస్పదం. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేస్తే అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తాం. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు మహారాష్ట్ర ,కర్ణాటక ,తమిళ నాడు తో పాటు యావత్ దేశ రైతులు కొనియాడుతున్నారు. రైతులు... ప్రతి పక్షాల అరోపలను తిప్పి కొట్టాలని పిలుపునిస్తున్నానని అన్నారు.

# తిరుమల టెక్నాలజీతో అక్టోపస్

తిరుమల, జూలై 6,కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి కొలువు తీరిన ఆంధ్రప్రదేశ్ లోని తిరుమలకు ప్రతిరోజు కొన్ని వేల మంది శ్రీవారి భక్తులు వెలుతుంటారు. వీకెండ్, పండుగలు, వరుస సెలవుల సందర్భంలో ప్రతిరోజు లక్ష మందికి పైగా తిరుమల కొండ మీదకు వెళ్లి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇలాంటి తిరుమలలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అత్యాధునిక టెక్నాలజితో తిరుమలలో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నట్లు, ఎలాంటి భద్రతాపరమైన సమస్యనైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఆక్టోపస్ అదనపు ఎస్పీ నగేష్ బాబు తెలిపారు. బుధవారం పీఏసీ- 4లోని సమావేశ మందిరంలో తిరుమల అదనపు ఎస్పీ ముని రామయ్యతో కలిసి అదనపు ఎస్పీ నాగేష్ బాబు ఆక్టోపస్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, వైద్య, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్టోపస్ అదనపు ఎస్పీ నగేష్ బాబు మాట్లాడుతూ తిరుమలలో తరచుగా ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా భద్రత లోపాలను అధిగమించవచ్చు అన్నారు. సంఘ విద్రోహులు తిరుమలలోని ఏదైనా ప్రదేశంపై దాడి చేసినప్పుడు ఎలా తిప్పికొట్టి భక్తులకు రక్షణ కల్పించాలి అనేది ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని ఆక్టోపస్ అదనపు ఎస్పీ నగేష్ బాబు తెలిపారు. ఈ విధంగా తిరుమలలోని ఒక విశ్రాంతి గృహంలో మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. ఆక్టోపస్ డీఎస్పీ నరసింహారావు సంఘ విద్రోహ శక్తులను ఎదుర్కొనేటప్పుడు ఏ విభాగం అధికారులు, సిబ్బంది ఏ కార్యక్రమాలు నిర్వహించాలి అనే విషయమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బుధవారం రాత్రి 8 నుండి 11 గంటల వరకు తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహం వద్ద ఆక్టోపస్ పోలీసు దళం, నిఘా మరియు భద్రతా విభాగం, పోలీసు, సంబంధిత శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. తిరుమలకు వెళ్లే భక్తుల వాహనాలను, భక్తులను తిరుపతిలోని అలిపిరి దగ్గర నిలిపివేసి క్షుణ్ణంగా సోదాలు చేస్తారు. ఇక తిరుమలలోని పలు ప్రాంతాల్లో అనుమానం వస్తే భక్తులను సోదాలు చేస్తుంటారు. ఇక శ్రీవారి దర్శనానికి వెళ్లే సమయంలో వైకుంఠం క్యూకాంప్లెక్స్ ల్లో పలు చోట్ల సోదాలు చేస్తుంటారు. ఎలక్ట్రానిక్ వస్తులు, మొబైల్ ఫోన్ లతో పాటు నిషేదిత వస్తువులను శ్రీవారి దర్శనం చేసుకునే భక్తులు తీసుకెళ్లడానికి ఎలాంటి అవకాశం లేదు. బ్రేక్ దర్శనం పేరుతో మోసంవిఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్ల పేరుతో తిరుమలలో హైదరాబాద్‌కు చెందిన భక్తుల్ని మోసం చేసిన ఘటన వెలుగు చేసింది. బ్రేక్ దర్శనం కోసం దళారుల్ని ఆశ్రయించడంతో నకిలీ టిక్కెట్లను విక్రయించి మోసానికి పాల్పడ్డారు. తిరుమలలో దళారులకు అడ్డుకట్ట వేయడానికి టీటీడీ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అవి ఫలితాన్ని ఇవ్వడం లేదు. పెద్ద ఎత్తున దళారుల్ని అరెస్ట్ చేసినా అడపాదడపా తిరుమలకు వచ్చే భక్తులు వీరి బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లు ఇప్పిస్తామని ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లను భక్తులకి అంటగట్టారు. హైదరాబాద్‌కు చెందిన భక్తులను మోసగించిన దళారుల ముఠాపై తిరుమల టూటౌన్ పోలీసులు రెండు రోజుల క్రితం కేసు నమోదయింది.ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన

కామిశెట్టి వేణు శ్రీవారి దర్శనం కోసం దళారి అభిషేక్‌ను ఆశ్రయించాడు. నాలుగు వీఐపీ టికెట్లు ఇప్పిస్తానని చెప్పి వేణు వద్ద నుంచి రూ.11వేలు తీసుకున్నాడు. మరో దళారి శ్రీను ఫోన్ నంబరు ఇచ్చి టిక్కెట్ల కోసం అతన్ని సంప్రదించాలని సూచించాడు.కామిశెట్టి వేణు ఆయన్ని సంప్రదించడంతో అతడు అశోక్ నాయక్ అనే మరో దళారి నంబరు ఇచ్చి అతన్ని కలవాలని కోరాడు. భక్తుడు అతని వద్దకు వెళ్లగా నాలుగు ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లను ఇచ్చి, ఏటీసీ కూడలి నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ మీదుగా వెళితే అక్కడ టికెట్ స్కానింగ్ చేసే శ్రీ లక్ష్మి శ్రీనివాస మ్యాన్‌పవర్‌కు చెందిన శివనారాయణ ఉంటాడని అతను అన్నీ చూసుకుంటాడని చెప్పి పంపారు.వేణు వద్ద ఉన్న నకిలీ టిక్కెట్లు తీసుకుని శివనారాయణ టికెట్లను స్కాన్ చేసినట్లు నటించి దర్శనానికి పంపించేశాడు. బ్రేక్ దర్శనం ఇప్పిస్తానని ప్రత్యేక దర్శనానికి పంపిస్తుండడంతో మోసపోయినట్లు గుర్తించిన భక్తుడు తితిదే విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అధికారులు టికెట్లను తనిఖీ చేసి అవి ఎస్ఈడీ నకిలీ టిక్కెట్లుగా గుర్తించారు. ఈ ఘటనలో మోసానికి పాల్పడిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# మందకొడిగా ఖరీఫ్

కడప, జూలై 6, జిల్లా వ్యవసాయ శాఖ 1.90 లక్షల ఎకరాల్లో సాగు ప్రణాళికను సిద్ధం చేసింది. జిల్లాలోని 36 మండలాల పరిధిలో 5,770 ఎకరాల్లోనే విత్తనం పడింది. 1.84 లక్షల ఎకరాల్లో విత్తనం పడాల్సి ఉంది. గతేడాది ఇదేసమయానికి సుమారు తొమ్మిది వేల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. గతేడాది సాగుతో పోలిస్తే 50 శాతం కూడా సాగుకు నోచుకోకపోవడం గమనార్హం. త్వరలో కడప-కర్నూలు కాల్వకు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో 92 వేల ఎకరాల్లో వరి సాగు ఊపందుకునే అవకాశం ఉందనే అంచనాలో వ్యవసాయశాఖ నిమగమైంది. జిల్లా వ్యాప్తంగా వరి, ఇతర పంటల సాగు ఊపందుకునే అవకాశాలు ఉన్నాయనే అంచనా వేసుకుంటోంది.జిల్లాలో జూన్‌లో 68.2 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి నైరుతి తిరోగమనం కారణంగా 35.9 మి.మీ మాత్రమే వర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగించింది. సీజన్ ఆరంభంలో మంచి వర్షపాతం నమోదైతే విత్తనం వేయడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. ఫలితంగా ఖరీఫ్ సీజన్ ఊపందు కునే అవకాశం ఉంటుంది. నమోదు స్థాయికి సగం మాత్రమే వర్షపాతం నమోదు కావడంతో వ్యవసాయ బోర్ల కింద మాత్రమే పంటల సాగు నడుస్తోంది. మెట్టప్రాంతాల్లో విత్తనం విత్తడానికి అవకాశం లేకుండా పోయింది.జులైలో 96.7 మి.మీ, ఆగస్టులో 118.4. మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. జులైలో 9.35 మి.మీ సాధారణ వర్షపాతం నమోదు కావడంతో రైతాంగం సాగుకు సన్నద్ధమైంది. ప్రస్తుతం అల్పపీడన వాతావరణం కొనసాగుతున్న నేపథ్యంలో కురుస్తున్న అడపాదడపా వర్షాలకు రైతాంగం ఆశాభావంతో ముందుకు కదులుతోంది. జులైలో నైరుతి ఏమే రకు సహకరిస్తుందనే అంశంపై ఖరీఫ్ సాగు ఆధారపడి ఉందని చెప్పవచ్చు.ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా పత్తి సాగవుతోంది. 2,398 ఎకరాల్లో విత్తనం పడింది. 2,092 ఎకరాల్లో మినుములు, 4,487 ఎకరాల్లో వేరుశనగ విత్తనం పడింది. జిల్లాలోని ప్రధాన ఆహార పంటల్లో మినుములు 837 ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా,

2092 ఎకరాల్లో విత్తనం పడడం గమనార్హం.53,268 ఎకరాల్లో పత్తి సాగు కావాల్సి ఉండగా 2,398 ఎకరాల్లోనే పడినట్లు తెలుస్తోంది. ఇతర పంటల సాగుదలను పరిశీలిస్తే మొక్కజొన్న 1407 ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా 61 ఎకరాల్లో సాగుకు నోచుకుంది. పప్పుదినుల సాగులో కందులు 8528 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 18 ఎకరాల్లో మాత్రమే సాగు కావడం గమనార్హం. ఆయిల్ సీడ్స్ వివరాలను పరిశీలిస్తే పొద్దుతిరుగుడు 2889 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 89 ఎకరాల్లో సాగు కావడం ఆందోళన కలిగిస్తోంది. సోయా బీన్ 2119 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 2.5 ఎకరాల్లో మాత్రమే విత్తనం పడడం వర్షాభావ తీవ్రతను తెలుపుతోంది. మిరప 3,198 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 195 ఎకరాల్లోనే విత్తనం పడడం ఆందోళన కలిగిస్తోంది. ఉల్లి, ధనియాల పంటల సాగు ఆనవాలే కనిపించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. మరో వాణిజ్య పంట పసుపు 7,518 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా ఒక్క ఎక రమూ సాగుకు నోచుకోకపోవడం గమనార్హం. జిల్లాలోని ప్రధాన ఆహారపు పంట వరి 82,041 ఎకరాలకు గానూ 261 ఎకరాల్లోనే సాగు కావడం గమనార్హం.

# బాలయ్య మీద దీపికా పోటీ



అనంతపురం, జూలై 6, హిందూపురం వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జ్ గా దీపికా రెడ్డి నియమిస్తూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత మరో పార్టీ విజయం సాధించలేదు. ఈ సారి అక్కడ విజయం సాధించాలన్న లక్ష్యంతో వైఎస్ఆర్‌సీపీ కొత్త నేతను ఎంపిక చేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ ల సమీక్షా సమావేశానికి.. ఎమ్మెల్సీ, ఇంచార్జ్ గా ఉన్న ఇక్బాల్ కు ఆహ్వానం ఇవ్వలేదు. దీపికా రెడ్డినేపిలిచారు. తాజాగా ఆమెకు ఇంచార్జ్ పదవిని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో హై ప్రొఫైల్ నియోజకవర్గాల్లో హిందూపురం ఒకటి. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత మరో పార్టీ అక్కడ గెలవలేదు . అందుకే ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా అక్కడి నుంచే పోటీ చేస్తూంటారు. ప్రస్తుతం బాలకృష్ణ అక్కడ నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. బాలకృష్ణను ఢీ కొట్టాలంటే ఎలాంటి ఇమేజ్ లేని నేత అవసరం అని ... ఐ ప్యాక్ డిసైడ్ చేయడంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దీపికా రెడ్డిని ఎంపిక చేశారని అంటున్నారు. పెద్దిరెడ్డిగా అత్యంత సన్నిహితుడిగా పేరు పడిన పెనుకొండ నియోజకవర్గానికి చెందిన ఓ నాయకుడి ద్వారా ఎమ్మెల్సీకి చెక్‌పెట్టి, దీపికను తెరపైకి తీసుకొచ్చారని చెబుతున్నారు. హిందూపురం వైసీపీలో చాలా గ్రూపులున్నాయి. కాంగ్రెస్ తరపున.. తర్వాత వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయిన నవీన్ నిశ్చల్ మరోసారి సీటు కోసం ప్రయత్నిస్తున్నారు. ఆయనకు ఆగ్రోస్ చైర్మన్ పదవి ఉంది. మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు వైసీపీలోనే ఉన్నారు. మైనార్టీ ఓటర్లు ఎక్కువగా ఉండటంతో గత ఎన్నికల్లో హిందూపురం నుంచి మాజీ పోలీసు అధికారి ఇక్బాల్ పోటీ చేశారు. ఆయన కర్నూలు జిల్లాకు చెందిన వారు. అక్కడ ఓడిపోయిన తర్వాత కూడా ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దాంతో ఆయనే హిందూపురంలో పెత్తనం చేస్తున్నారు. అయితే ఆయనను బలంగా వ్యతిరేకించే వర్గం అక్కడ ఉంది. ఓ వర్గానికి చెందిన చౌళూరు రామకృష్ణారెడ్డి అనే నేత హత్యకు గురయ్యారు. ఈ హత్యలో ఇక్బాల్ పేరే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. అయితే చర్యలు తీసుకోలేదు కానీ..ఆయనను పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.నియోజకవర్గంలో పెద్దగా ఎవరికీ తెలియని దీపికారెడ్డిని ఇంచార్జ్ గా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం అర్ధరాత్రి ప్రకటన విడుదల చేసింది. దీంతో వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో హిందూపురం టికెట్.. ఆమెకి కేటాయించడం దాదాపు ఖాయమైనట్లే. రాజకీయాల్లో అసలు ఎవరికీ తెలియని నేతను తీసుకొచ్చి.. నిలబటెట్టం అంటే సాహసం అనుకోవాలి. అదీ కూడా బాలకృష్ణ లాంటి మాస్ లీడర్ పై కొత్త నేతను దింపితే.. అందరి సహకారంతో పని చేస్తేనే పోటీ ఇవవగలుగుతారు. ఇప్పుడు టిక్కెట్ ఆశిస్తున్న నేతలంతా పని చేయడం మానేస్తారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# జనసేనానికి ఇన్ స్టాలో ఫుల్ ఫాలోయర్స్

గుంటూరు, జూలై 6, పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమాల్లో యాక్టివ్ గా ఉంటారు. రాజకీయ అంశాలను తరచూ సామాజిక మాధ్యమాల్లో ప్రస్తావిస్తుంటారు. తాజాగా ఆయన ఇన్ స్టాగ్రామ్ లో అకౌంట్ ఓపెన్ చేశారు.: జనసేన అధినేత పవన్ కల్యాణ్...సామాజిక మాధ్యమాల్లో యాక్టివ్ గా ఉంటారు. ప్రజాసమస్యలు, వైసీపీ పాలనపై ఆయన తరచూ సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తుంటారు. ఇప్పటికే ట్విట్టర్, ఫేస్ బుక్ లో పవన్ కల్యాణ్ ఖాతాలు ఉన్నాయి. తాజాగా ఆయన ఇన్ స్టాగ్రామ్ లో ఎంట్రీ ఇచ్చారు. ఇంకా ఒక్క పోస్టు పెట్టకుండానే లక్షల మంది సబ్ స్క్రైబ్ చేసుకున్నారు. పవన్ ఇన్ స్టాగ్రామ్ లో అకౌంట్ ఓపెన్ చేశారన్న వార్తతో ఫ్యాన్స్ సందడి చేస్తున్నారు. ఇప్పటి వరకు 7 లక్షల మంది ఫాలోవర్స్ వచ్చారు. పవన్ కల్యాణ్ ట్విట్టర్ ఖాతాకు ఉన్న ప్రొఫైల్ చిత్రాన్నే ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ ప్రొఫైల్ కు పెట్టారు. పవన్ త ఇన్ స్టాగ్రామ్ ద్వారా రాజకీయ అభిప్రాయాలను పంచుకుంటారని తెలుస్తోంది. ఇన్ స్టా గ్రామ్ బయోలో 'ఏలుగెత్తు, ఎదిరించు, ఎన్నుకో .. జై హింద్!' అని రాశారు. ఇన్ స్టాలో పవన్... పొలిటికల్ అప్‌డేట్స్ మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలుస్తోంది.ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ అయిన పవన్... ఇటీవలె వారాహి విజయ యాత్ర తొలి విడత పూర్తి చేసుకున్నారు. వారాహి యాత్రకు ప్రజల్లో మంచి ఆదరణ రావడంతో రెండో విడత యాత్రకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటు రాజకీయం, అటు సినిమా రంగాన్ని బ్యాలెన్స్ చేస్తున్నారు పవన్. వరుసగా సినిమాలు చేస్తూనే... ప్రజా సమస్యలపై స్పందిస్తూ రాజకీయాల్లోనూ దూకుడు పెంచారు. ఏపీ ప్రభుత్వంపై విరుచుకు పడే పవన్... సామాజిక మాధ్యమాల్లోనూ వైసీపీపై విమర్శలు చేస్తుంటారు. కార్టూన్స్, కొటేషన్లతో వైసీపీ నేతలకు చురకలు అంటిస్తుంటారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ జనసేన స్పీడప్ అయింది. పవన్ కల్యాణ్ ఎప్పుడూ తన అభిమానులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని భావిస్తున్నారు. ఇప్పటికే జనసేన అధికారిక వెబ్ సైట్, ట్విట్టర్, ఫేస్ బుక్, యూట్యూబ్ ద్వారా తాను చెప్పదలుచుకున్నవి ముక్కు సూటిగా చెప్తున్నారు. తాజాగా ఇన్ స్టాలో ఎంట్రీ ఇచ్చిన పవన్.. తన అభిమానులు, కార్యకర్తలకు ఇకపై నిత్యం టచ్‌లో ఉండనున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పవన్ దూకుడు పెంచారు. యువతను ఆకట్టుకునేందకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే సోషల్ మీడియాను యాక్టివ్ అయ్యారు పపన్.జనసేనాని పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఓ వైపు బ్రో, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్, హరిహర వీరమల్లు సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు రాజకీయాలలో యాక్టివ్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గద్దెదించడమే లక్ష్యమని అంటున్నారు. 'వారాహి విజయ యాత్ర' చేసిన పవన్... మొదటి విడత సక్సెస్ కావడంతో రెండో విడత యాత్ర ప్రారంభించడానికి రెడీ అయ్యారు. వారాహి మొదటి విడత యాత్రలో భాగంగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో పవన్ పర్యటించారు.

# ఏపీలో మల్లాది కృష్ణారావు పొలిటికల్ ఎంట్రీ

విశాఖపట్టణం, జూలై 6 మల్లాడి కృష్ణారావు.. యానాం అసెంబ్లీ నియోజకవర్గం వేదికగా పాండిచ్చేరి రాష్ట్ర రాజకీయాల్లో మూడు దశాబ్దాలుగా కీలకమైన నేతగా ఉంటున్నారు. మల్లాది కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ తో కూడా అదే తరహా రాజకీయ సంబంధాల్ని కలిగి ఉన్న విషయం అందరికి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ దగ్గర 30 చ.కి.మీ. విస్తీర్ణం ఉన్న ఈ కేంద్రపాలిత ప్రాంతం యానాం పేరుకు పుదుచ్చేరి రాష్టం అయినా మాట్లాడేదంతా తెలుగు భాషనే. యానాం వార్తలు మన తూర్పుగోదావరి జిల్లా పేపర్లలోనే వస్తాయి. యానాంకు ఆ రాష్ట్ర రాజధాని పాండిచ్చేరి 870 కి.మీ. దూరంలో తమిళనాడులో ఉంది. యానాం 1954 దాకా భారతదేశంలోని ఫ్రెంచ్ కాలనీగా ఉంది. ప్రస్తుతం పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలో భాగం. 1954లో విమోచనం చెంది, స్వతంత్ర భారతావనిలో విలీనం చెందినా 1956 లో భాషా ప్రాతిపదికన తెలుగు రాష్ట్రంలో కలవలేదు. దాంతో అది పాండిచ్చేరి లో అలా ఉండిపోవాల్సి వచ్చింది. గతంలో కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ కూడా యానాన్ని గ్రేటర్ కాకినాడలో కలపాలని తీర్మానం చేసింది. 870 కిలోమీటర్ల దూరంలోని రాజధాని తమిళ పుదుచ్చేరికి కంటే యానాం ప్రజల ప్రయాణం కాకినాడ కేంద్రం గానీ జరుగుతుంతుంది. అలాంటి యానాంలో ఉన్నది కేవలం 55 వేలు ఓట్లు అయినా గత 70 ఏళ్లలో దాదాపు 60 యేళ్లు ఇద్దరే ఎమ్మెల్యేలుగా ఉండే వారు. వారిలో మల్లాడి కృష్ణా రావు ఒకరు. 1996 నుంచి 2021 వరకు 25 సంవత్సరాలు ఏకచకాధిపత్యంగా ఐదు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా, 2006 నుంచి పర్యాటక, స్థానిక పరిపాలన, పౌర విమానయానం, గ్రామీణాభివృద్ధి, జిల్లా, గ్రామీణాభివృద్ధి శాఖలను, 2008 లో రెండవసారి రెవెన్యూ, ఎక్సైజ్, ఫిషరీస్, పర్యాటకం, పౌర విమానయాన మంత్రిగా చేశారు. 2016-2021 కాలంలో పుదుచ్చేరి వైద్యశాఖ మంత్రిగా పనిచేసారు.రాజకీయాల్లోకి రాకముందు సామాజిక కార్యకర్తగా విశేషమైన నేపథ్యం మల్లాడికి ఉంది. యానాం సమస్యల పరిష్కారం కోసం అంటూ 1994 లో యానాం నుంచి పాండిచ్చేరి కి 870 కిలోమీటర్ల దూరాన్ని వందలాది మంది కార్యకర్తల తో ఐదు రోజుల్లో నడిచి వెళ్ళి సంచలనం



సృష్టించిన నేతగా పేరుంది. అలాగే ఓల్డ్ ఏజ్ హోం, బ్లడ్, ఐ బ్యాంక్ ల ఏర్పాటు, పేదలకు తన సొంత స్థలం లో పలు కాలనీ లు నిర్మించిన నేతగా కూడా చెబుతుంటారు. అలాంటి నేత ఆ రాష్ట్ర హోం మంత్రిగా ఉంటూనే 2021 లో తాను యానాం నుంచి పోటీ చేయనంటూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించి సంచలనం సృష్టించాడు. 2020 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భారీ ఎత్తున 56 బీ సీ కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథిగా హాజరైన మల్లాడి.. అదే వేదికపై యానాం నుంచి ఇక పోటీ చేయనని ప్రకటించడం అప్పట్లో సంచలనం అయింది. ఈ విషయం ఇంకా మా పాండిచ్చేరి రాష్ట్ర సీఎం కు చెప్పలేదు మీ ముఖ్యమంత్రి సమక్షంలో చెప్తున్నాను అంటూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద చర్చకే దారి తీశాయి. అనంతరం అక్కడ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామిని నిలబెట్టి మద్దతు ఇచ్చారు కానీ అక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడ్డ గొల్లపల్లి అశోక్ శ్రీనివాస్ గెలవడం, ఆ తర్వాతా పాండిచ్చేరి రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి గా యానాం లో ఆయన రాజకీయ ప్రయాణం సాగిస్తూనే ఉన్నారు.అదే సమయంలో యానాం లో మంత్రిగా ఉన్నా అప్పటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తో సన్నిహితుడిగా ముద్రపడ్డ మల్లాడి కృష్ణా రావు ఆయన తర్వాతా జగన్ తోనూ సన్నిహిత, రాజకీయ సంబంధాలను సాగిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఈస్ట్ గోదావరి జిల్లా ముమ్మిడివరం తో పాటు పలు మత్స్యకార ఓటర్లు ఎక్కువగా ఉండే నియోజకవర్గాలలో ఆయన అప్పట్లో వైఎస్ కు అనుకూలంగా, ప్రస్తుతం వైసీపీ కు అనుకూలంగా ప్రచారం కూడా చేస్తూ ఉంటారని ప్రచారం ఉంది. బిసీ ? అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఐక్యతా సంస్థలకు గౌరవ అధ్యక్షులుగా ఉంటూ 2019 ఎన్నికలకు ముందు బీసీ సంఘాలను వైసీపీ కు అనుకూలంగా మలిచేందుకు కూడా ప్రయత్నించారని చెబుతుంటారు. అనంతరం ఆయనకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం టీటీడీ పాలక మండలి సభ్యులు గా కూడా అవకాశం ఇచ్చింది. ప్రస్తుతం ఆయన ఆ పదవిలో కూడా కొనసాగుతున్నారు.అలాంటి కృష్ణా రావు ఇటీవల విశాఖ లోని ఒక ప్రైవేట్ హోటల్ లో బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించారు. బీసీలు అందరూ ఐక్యంగా ఉండాలంటూ బీసీల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారట. అందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని జిల్లా కేంద్రాలలో ఈ సమావేశాల ఏర్పాటుకు సిద్ధమయ్యారట. అలాగే రాష్ట్రంలో పలువురు బీసీ నాయకులను కలిసే పనిలో ఉన్నారట. ప్రభుత్వం పట్ల బీసీ ల వైఖరిని తెలుసుకోవడం, వాటిని సరిదిద్దేలా ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నారట. ఈ అసైన్మెంట్ ప్రభుత్వ పెద్దలు ఇచ్చారో లేదంటే వైఎస్ కుటుంబం తో ఉన్న సాన్నిహిత్యం వల్ల తానే చేస్తున్నాడో, లేక నిజంగా బీసీల ఐక్యతా రాగమా అన్నది అర్థం కావడం లేదన్నది ఒక వాదన. అయితే ఆయన పుదుచ్చేరి రాజకీయాలకంటే ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల పై ఇటీవల మక్కువ చూపుతున్నారనీ, యానాం నుంచి ఇక పోటీ చేయనని ప్రకటించిన నేపథ్యంలో అదే సమయంలో ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లోకి రావాలని అనుకున్నారా? అందుకే బీసీ సంఘాల ఐక్యత పేరుతో అన్ని ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించాలని మొదట విశాఖలో నిర్వహించారా? 2024 ఎన్నికల్లో కీలకంగా భావిస్తున్న బీసీ ఓట్ల ఐక్యత పై దృష్టి ఉన్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ పెద్దలే కృష్ణా రావును రంగంలోకి దించారన్న చర్చ ప్రస్తుతం ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# టాప్ ఇంజనీరింగ్ కాలేజీలు ఇవే

విజయవాడ, జూలై 6, విద్యార్థులు ఇంటర్ పూర్తి కాగానే ఇంజినీరింగ్, మెడిసిన్, బీ ఫార్మసీ లాంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరుతుంటారు. ప్రస్తుతం ఇంటర్ పూర్తయిన విద్యార్థులు మంచి కాలేజీలు ఏమున్నాయి అని సెర్చ్ చేస్తున్నారా. అయితే వారు ఈ వివరాలపై ఓ లుక్కేస్తే బెటర్. ఎన్ఐఆర్ఎఫ్ జాబితాలో టాప్-200లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 ఇంజినీరింగ్ కళాశాలలు చోటు దక్కించుకున్నాయి. కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ ఐ ఆర్ ఎఫ్) 2023 సంవత్సరానికి గానూ దేశంలోని ఇంజినీరింగ్ కళాశాలల ర్యాంకులను వెల్లడించింది. టాప్ -200లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 కాలేజీలు చోటు దక్కించుకున్నాయి. బెస్ట్ ఫ్యాకల్టీ, బెస్ట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ల్యాబ్, ప్రతి ఏడాది విద్యార్థుల ఫలితాలు లాంటి ఎన్నో అంశాలను పరిగణనలోకి ర్యాంకులను కేటాయిస్తుంటారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ ఐ ఆర్ ఎఫ్) 2023 సంవత్సరానికి గానూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాలుగు కాలేజీలు టాప్ -100లో స్థానం పొందాయి.

# తెల్ల జుట్టును నల్లగా మార్చే న్యాచురల్ హెయిర్ ప్యాక్ లు ..!!



నేటి యువతలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గ్రే హెయిర్. బాల్యంలో లేదా యుక్తవయస్సులో జుట్టు తెల్లగా కలిగి ఉండటం వారిని చాలా ఇబ్బందులకు గురిచేసే విషయం. అయితే, ఇవేమీ పరిష్కరించలేని సమస్యలు కావు. నేచురల్‌గా గ్రే హెయిర్‌ను తిరిగి నల్లగా మార్చడానికి అనేక మార్గాలు ఉన్నాయి. తలపై పదే పదే బ్లీచింగ్ లేదా కెమికల్స్ అప్లై చేయడం వల్ల రంగు మొత్తం తొలగిపోతుందని బ్యూటీషియన్ నిపుణులు అంటున్నారు.జుట్టుకు రసాయనాలు పూస్తే, జుట్టు పెరుగుదల మరియు నాణ్యత తగ్గుతుంది. అలాగే మరింత జుట్టు నెరవడానికి దారితీస్తుంది. నేచురల్ రెమెడీస్ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కలిగించకుండా మీ జుట్టు పెరుగుదలకు మరియు జుట్టు ఆరోగ్యానికి సహాయపడతాయి. యుక్తవయస్సు రాకముందే జుట్టు నెరిసిపోతున్నవారు? ఇప్పటికే తెల్ల జుట్టు ఉన్న వారు కూడా ఈ క్రింద పరిచయం చేసిన హోం రెమెడీస్ ను ఎలా ఉపయోగించాలో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.అకాల బూడిద జుట్టుకు అనేక కారణాలు ఉన్నాయి. జన్యుశాస్త్రం నుండి పర్యావరణ కారకాల వరకు అనేక అంశాలు ఉండవచ్చు.వంశపారంపర్యత: పురుషులు, మహిళలు మరియు పిల్లలలో జుట్టు అకాల నెరసిపోవడానికి ప్రధాన మరియు సాధారణ కారకాల్లో ఒకటి. చరిత్రలో మీరు దీనిని అనుసరించే అవకాశం ఎక్కువగా ఉంది. బూడిద లేదా తెల్లటి జుట్టు జన్యుపరంగా సంక్రమిస్తుంది.మెలనోసైట్స్ అని పిలువబడే జుట్టు మూలాల్లోని కణాలు రెండు పిగ్మెంట్లను ఉత్పత్తి చేస్తాయి. ఈ రెండు వర్ణద్రవ్యం అణువులు, పియోమెలనిన్ మరియు యూమెలనిన్, మానవులకు వారి సహజ జుట్టు రంగును అందిస్తాయి. కానీ కాలక్రమేణా ఇవి సెల్ ఉపరితలంపై మెలనోజోమ్‌ల ఉత్పత్తి ద్వారా క్రమంగా తగ్గుతాయి. అందువల్ల, జుట్టు యొక్క రూపాన్ని బూడిదరంగు లేదా తెల్లగా మారవచ్చు.మీరు చాలా లావుగా ఉన్నారా? అయితే ఈ అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది జాగ్రత్త..!! మీరు చాలా లావుగా ఉన్నారా? అయితే ఈ అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది జాగ్రత్త..!!ఒత్తిడి అనేది ఎవరినైనా ఎప్పుడైనా ప్రభావితం చేసే విషయం. మీరు అనుభవిస్తున్న ఒత్తిడితో, మీ శరీరం ఎలా అనిపిస్తుంది మరియు ఎలా ఉంటుందో మీరు శ్రద్ధ వహించాలి. ఈ రకమైన అసౌకర్యం కింద మీలో ఎలాంటి మూడ్‌లు లేదా ప్రవర్తనలు ఉత్పన్నమవుతాయో కూడా ఇది నిర్ణయిస్తుంది. ఇది భావోద్వేగ, శారీరక లేదా రెండూ కావచ్చు.విటమిన్ ః-12 నాడీ వ్యవస్థ ఆరోగ్యం, మెదడు పనితీరు మరియు గుండె కండరాల అభివృద్ధిని ప్రోత్సహించే అవసరమైన మరియు అవసరమైన విటమిన్. ఇది ఎర్ర రక్త కణాలను తయారు చేయడంలో కూడా సహాయపడుతుంది. మన శరీరాలు ఎక్కువగా నీరు (సుమారు 90 శాతం), చేపలు లేదా మాంసంలో లభించే ప్రోటీన్లు మరియు రక్తపోటును నియంత్రించడానికి పొటాషియం వంటి ఖనిజాలతో తయారు చేయబడినందున మనకు ఇది అవసరం.బ్లాక్ టీ హెయిర్ మాస్క్: బ్లాక్ టీ ని మీ తలకు ఉపయోగించడం ద్వారా త్వరలో మీరు మార్పులు చూస్తారు. తలస్నానం చేసిన తర్వాత తలారా బ్లాక్ టీ వాటర్ పోసుకోవడం వల్ల తెల్ల జుట్టు కూడా తిరిగి నల్లగా మారుతుంది. అంతే కాదు జుట్టుపై బ్లాక్ టీ పడగానే జుట్టు మంచి షైనింగ్ తో న్యాచురల్ గా మెరుస్తుంటుంది.కొబ్బరి నూనె తర్వాత మంచి బ్యూటీ బెనిఫిట్స్ కలిగినది బాదం నూనె. చాలా మొండిగా మారిన తెల్లజుట్టను నివారించడానికి బాదం నూనెను గోరువెచ్చగా వేడి చేసి తలకు అప్లై చేసి బాగా మసాజ్ చేయండి. ఈ నూనెలో ఉండే విటిమన్ ఇ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. తెల్లజుట్టును నివారిస్తుంది.తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఒక బంగాళదుంపను తీసుకుని ఉడికించి ,

ఆ నీటితో జుట్టును శుభ్రం చేసుకోండి. దీని తర్వాత కొద్దిగా పెరుగును తలకు పట్టించి 10 నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయండి.జుట్టు మూలాల నుండి వెంట్రుకల పొడవునా బ్లాక్ కాఫీని అప్లై చేయండి. ఇలా చేయడం వల్ల నల్ల జుట్టు తెల్లగా మారుతుంది. ఈ చిట్కాతో జుట్టు నల్లగా మారడానికి కొంచెం ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇది సురక్షితమైనది. ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.ఈ న్యాచురల్ డై తెల్ల జుట్టును బ్లాక్ గా మార్చుతుంది . అందుకు మీరు చేయాల్సిందల్లా, ఉసిరియాను నీటిలో వేసి ఉడికించి, వాటిని మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని నేరుగా జుట్టుకు అప్లై చేయండి. ఈ రెమెడీని నెలలో మూడు సార్లు చేస్తే మీ తెల్ల జుట్టు బ్లాక్ గా మరియు బ్యూటిఫుల్ గా మారుతుంది.కొబ్బరి నూనె యొక్క అద్భుతమైన ప్రయోజనాలన్నీ మీకు తెలుసు. ఎక్కువగా మనం రోజూ జుట్టుకు కొబ్బరినూనె రాసుకుంటాం. కొబ్బరి నూనెతో కరివేపాకును ఉపయోగించండి. ఇది జుట్టు పెరుగుదల మరియు పోషణలో సహాయపడే చాలా ప్రభావవంతమైన సమ్మేళనం. ఈ మాయిశ్చరైజింగ్ ట్రీట్‌మెంట్ ఉపయోగించిన తర్వాత మీ తలకు మసాజ్ చేయండి. ఇది మీ జుట్టును నల్లగా మారుస్తుంది.అకాల బూడిదను నివారించడానికి ఉల్లిపాయలు పురాతన నివారణలలో ఒకటి. మరియు ఇది ఎల్లప్పుడూ మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఒక మూలవస్తువుగా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయలు బూడిద వెంట్రుకలను భర్తీ చేయడమే కాకుండా వాటి విటమిన్ సితో అద్భుతమైన మెరుపును కూడా జోడిస్తాయి.ఒకరి జుట్టుకు గోరింటను అప్లై చేసే ప్రసిద్ధ సంప్రదాయం సౌందర్య ప్రయోజనాల కోసం మాత్రమే కాదు, ఇది అకాల తెల్లజుట్టును నివారించడంలో కూడా సహాయపడుతుంది. ఇది గుడ్డు ఆధారిత మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా మీ జుట్టుకు బలం చేకూరుస్తుంది. ఈ పురాతన చికిత్సను ఉపయోగించడం ద్వారా, మీరు మీ జుట్టును దాని మూలాల నుండి పోషించవచ్చు. మీ నెరిసిన జుట్టు త్వరలో మళ్లీ నల్లగా మారుతుంది.

# వ్యాయామం చేయడానికి ఇదే బెస్ట్ టైమ్ అంటున్న పరిశోధనలు..ఈ సమయంలో వ్యాయామం చేస్తే ఆయుష్షు పెరుగుతుంది..



ప్రస్తుతం మారుతన్న జీవనశైలి కారణంగా కష్టపడి పనిచేసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది. నేటితో పోల్చితే గతంలో మన పూర్వీకులు బాగా కష్టపడి శరీరానికి శ్రమ కల్పించే వారు. అలాంటి జీవన విదానంలో ఎవ్వరూ ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడేవారు కాదు. కానీ ఈ యాంత్రిక జీవన విధానంలో ప్రతిదీ మిషన్లే చేసిపెడుతుంటే, ఇక చేతికి పనులు ఎక్కడ?ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రమం తప్పకుండా వ్యాయామం అవసరం.వృద్ధాప్యంలో ఆరోగ్యంగా ఉండాలన్నదే అందరి కోరిక. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే అందుకు ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు మనకు తెలియకుండానే బరువు పెరగడం వంటి అనేక సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, బరువు తగ్గడానికి మరియు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చాలా మంది ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం శారీరక శిక్షణలో నిమగ్నమై ఉండటం మనం చూడవచ్చు. యువకులు కూడా బరువు పెరగడం మరియు పొట్ట కొవ్వు వంటి శారీరక సవాళ్లను ఎదుర్కొంటున్నారు, కాబట్టి చాలా మంది ఉదయం మరియు సాయంత్రం పార్కులు మరియు బీచ్‌లలో వ్యాయామం చేస్తూ కనిపిస్తుంటారుఅయితే ఆరోగ్యంగా ఉండాలంటే మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారం, ద్రవాలుతీసుకోవడం, వ్యాయామం చేయడం వంటి అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ వ్యాయామాన్ని మార్చడానికి, రొటీన్ ఏమిటి లేదా ఏ సమయంలో వ్యాయామం చేయాలి అనే ప్రశ్న తరచుగా తలెత్తుతుంది. దీనిపై చాలా చర్చలు జరుగుతున్నా సరైన సమాధానం మాత్రం లేదు. అయితే ఏ సమయంలో వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందో తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఇంకా ఈ అధ్యయనం ఏం చెబుతుందో ఇక్కడ తెలుసుకుందాం..గత సంవత్సరంలో ఒక అధ్యయనంలో, ఉదయాన్నే వ్యాయామం చేసే మహిళలు బొడ్డు కొవ్వును తగ్గించడంతో పాటు వారి రక్తపోటు కూడా తగ్గుతుంది. కానీ ఒక కొత్త పరిశోధన ద్వారా మరో కొత్త విషయం కనుగొనబడినది. ఈ పరిశోధన గురించి నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురించబడింది. ఉదయం లేదా సాయంత్రం వ్యాయామం చేయడంతో పోలిస్తే, మధ్యాహ్నం వ్యాయామం చేయడం ద్వారా అకాల మరణాలు మరియు అకస్మిక ప్రమాదం తగ్గుతుందని తేలింది.యాంజియోప్లాస్టీ అంటే ఏంటి? సుష్మితా సేన్ తీసుకున్న ఈ చికిత్స ఎంత వరకు ఉపయోగపడుతుంది? యాంజియోప్లాస్టీ అంటే ఏంటి? సుష్మితా సేన్ తీసుకున్న ఈ చికిత్స ఎంత వరకు ఉపయోగపడుతుంది?పరిశోధన జఖ బయోమెడికల్ డేటాబేస్‌లోని 92,000 మంది వ్యక్తుల ఆరోగ్యం మరియు జనాభా డేటాను అంచనా వేసింది, ఇది సుమారు 500,000 జఖ నివాసితుల కోసం ఆరోగ్య డేటాను కలెక్ట్ చేయబడినది. ఉదయం మరియు సాయంత్రం కాకుండా మధ్యాహ్నం వ్యాయామం చేయడం వల్ల అకాల మరణం నుండి రక్షణ పొందవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ అధ్యయన ఫలితాలు నేచర్ జర్నల్‌లో ప్రచురించబడ్డాయి.పరిశోధనలో పాల్గొన్నవారికి యాక్సిలరోమీటర్లు ఇవ్వబడ్డాయి, ఇది ఏడు రోజుల వ్యవధిలో వ్యక్తి ఎంత తరచుగా మరియు ఏ తీవ్రతతో వ్యాయామం చేశాడో కొలుస్తుంది. ఈసారి శాస్త్రవేత్తల బృందం చాలా



సంవత్సరాల తర్వాత సహ భాగస్వాముల మరణ రికార్డులను చూసింది. సుమారు 3,000 మంది పార్టిసిపెంట్లు మరణించారని, అందులో సుమారు 1,000 మంది గుండె జబ్బులతో మరియు 1,800 మంది క్యాన్సర్‌తో మరణించారని కనుగొనబడింది.ఆశ్చర్యకరంగా, చాలా సమయం మితమైన లేదా తీవ్రమైన శారీరక శ్రమ చేసే పురుషులు మరియు మహిళలు (ఉదా. చురుకైన నడక) అరుదుగా వ్యాయామం చేసే వారి కంటే ఎక్కువసేపు మెలకువగా ఉంటారు. అలాగే, మధ్యాహ్నం వ్యాయామం మరియు దీర్ఘాయువు మధ్య మంచి సంబంధం ఉంది.ఏ సమయంలో ఎక్కువ శారీరక వ్యాయామం చేస్తున్నారు.. యాక్సిలరోమీటర్ల ద్వారా ఎలా చేస్తున్నారు. ఇందులో అనేక ఆశ్చర్యకరమైన పరిశోధన ఫలితాలు వెల్లడయ్యాయి. అంటే, చురుకైన నడక వంటి శారీరక శ్రమలో నిమగ్నమైన వ్యక్తులు అరుదుగా వ్యాయామం చేసే వారి కంటే ఎక్కువ ఆయుర్దాయం కలిగి ఉన్నారని కనుగొనబడింది. అదే సమయంలో, మధ్యాహ్నం సమయంలో వ్యాయామం చేసే వారి ఆయుర్దాయం కొంచెం ఎక్కువగా ఉందని అధ్యయనంలో పాల్గొన్న బృందం నివేదించింది. అదే సమయంలో మిగతా సమయాలతో పోలిస్తే మధ్యాహ్న సమయంలో గుండెపోటు రావడం తక్కువని చెప్పిన పరిశోధకులు.. ఈ రెండూ యాదృచ్ఛికంగా కలిసొస్తాయని సూచించారు.

# బట్టతల తొలిదశలోనే గుర్తించి ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది..బట్టతల రాకుండా కొన్ని 'అద్భుతమైన' నూనెలు



జుట్టు రాలడం అనేది స్త్రీల సమస్య అని మనందరం అనుకుంటాం. కానీ పురుషులకు కూడా ఇది పెద్ద సమస్యగా మారింది. అందుకు కారణం చెడు ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వాటిలో వంశపారంపర్యం, హార్మోన్ల అసమతుల్యత, స్కాల్ప్ ఫంగల్ ఇన్ఫెక్షన్లు, ఒత్తిడి. చాలా ఆటో ఇమ్యూన్ వ్యాధులు మరియు పోషకాహార లోపాలు మరియు ప్రస్తుత జీవనశైలి కారణంగా, యువకులు కూడా జుట్టు రాలే సమస్యను ఎదుర్కొంటున్నారు. చిన్న వయస్సులోనే బట్టతల రాలడం ప్రారంభమవుతుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి పురుషులు వివిధ రకాల ఆహారాలు మరియు చికిత్సలను అనుసరిస్తారు. అయితే ఆ తర్వాత కూడా కొందరికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. అయితే, ఒత్తిడికి లోనవ్వకుండా కొన్ని హోం రెమెడీస్‌ని అనుసరించడం ద్వారా జుట్టు రాలే సమస్య నుండి బయటపడవచ్చు. బట్టతలను నివారించడంలో కొన్ని ముఖ్యమైన నూనెలు బాగా సహాయపడుతాయి. అవేంటో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం..కొబ్బరి నూనెలో ఉండే లారిక్ యాసిడ్ కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటుంది. అవి జుట్టు షాఫ్ట్‌లోకి చొచ్చుకుపోయి, జుట్టు నుండి ప్రోటీన్ నష్టాన్ని తగ్గిస్తాయి. జుట్టు రకాన్ని బట్టి కొబ్బరి నూనెను తలస్నానానికి ముందు లేదా తర్వాత ఉపయోగించవచ్చు. జుట్టు జిడ్డుగా ఉంటే, ఈ చికిత్సను రాత్రిపూట లేదా కడగడానికి కొన్ని గంటల ముందు తలకు అప్లై చేయవచ్చు. కొబ్బరి నూనెను మీ తల మరియు జుట్టు అంతటా అప్లై చేసి మసాజ్ చేయండి.పొడి జుట్టుకు కండీషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. జుట్టు పెరుగుదలకు కొబ్బరి నూనెపై మరింత పరిశోధన అవసరం. ఇది జుట్టు షాఫ్ట్ యొక్క సరళతను నిరోధిస్తుంది. ఇది స్కాల్ప్ హెయిర్ ఫోలికల్స్‌ని హెల్తీగా మారుస్తుందని ఒక అధ్యయనం నివేదించింది.పుదీనాతో చేసిన పిప్పరమింట్ ఆయిల్ జుట్టుకు చాలా ప్రయోజనాలను అందిస్తుంది. పిప్పరమెంటు నూనెలో విటమిన్ ఎ, సి, కాల్షియం, ఖనిజాలు మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. పెప్పర్ మింట్ ఆయిల్ ను తలకు పట్టించడం వల్ల తలలో రక్త ప్రసరణ పెరిగి జుట్టు పెరగడానికి సహాయపడుతుంది. ఇది కాకుండా, పురుషులు కొబ్బరి నూనె మరియు ఆలివ్ నూనెను కూడా ఉపయోగించవచ్చు.కలబందను చాలా కాలంగా జుట్టు రాలడాన్ని నయం చేయడానికి ఉపయోగిస్తున్నారు. ఇది స్కాల్ప్ ను మృదువుగా చేస్తుంది మరియు జుట్టును కండిషన్ చేస్తుంది. ఇది చుండ్రును తగ్గిస్తుంది మరియు హెయిర్ ఫోలికల్స్ అధిక నూనె స్రావాన్ని నిరోధిస్తుంది. స్వచ్ఛమైన అలోవెరా జెల్‌ను వారానికి ఒకటి రెండు సార్లు తలకు మరియు జుట్టుకు అప్లై చేయవచ్చు. మీరు కలబందతో షాంపూ మరియు కండీషనర్ కూడా ఉపయోగించవచ్చు.జుట్టు పెరుగుదలకు అత్యంత ప్రభావవంతమైన హోం రెమెడీలలో ఉల్లిపాయ రసం ఒకటని అందరికీ తెలిసిందే. ఉల్లిపాయ రసాన్ని జుట్టు మూలాలకు పట్టించడం వల్ల ఫోలికల్స్ బలపడతాయి. ఇది జుట్టు రాలడాన్ని ఆపుతుంది. అంతే కాకుండా ఉల్లిపాయ రసం కూడా కొత్త జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. రెగ్యులర్ గా వాడితే బట్టతల మాయమవుతుంది.తలకు మసాజ్ చేస్తూ హెయిర్ ఆయిల్స్ మరియు హెయిర్ మాస్క్‌లు రెండింటినీ క్రమమైన వ్యవధిలో అప్లై చేయడం వల్ల జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. జుట్టు సాంద్రతను మెరుగుపరుస్తుంది. హెయిర్ మసాజ్ వల్ల జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందని మరియు హెయిర్ ఫోలికల్ యొక్క బేస్ వద్ద ఉన్న చర్మపు



పాపిల్లా కణాలను బలంగా మారుస్తుంది. ఈ కణాలు జుట్టు తిరిగి పెరగడానికి సహాయపడుతాయి. వెంట్రుకల పెరుగుదల మరియు రాలిపోయే సమయంలో తిరిగి పెరిగే చక్రంలో ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.మగవారి బట్టతలకి ఒత్తిడి కూడా ఒక కారణం కావచ్చు. మీ జుట్టు రాలిపోతుంటే, మీరు ఒత్తిడిని తగ్గించుకోవాలి. టెన్షన్ మరియు ఆందోళన నుండి బయటపడండి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి రోజూ వ్యాయామం చేయండి. దీనితో పాటు, మంచి నిద్ర కూడా ఒత్తిడిని తగ్గించడానికి గొప్ప మార్గం.పైన పేర్కొన్నవన్నీ అనుసరించడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం అవసరం.



# మీకు ఇష్టమైన అన్ని కూరగాయలను మరియు పండ్లను మీ పెరట్లోనే ఇలా పెంచేసుకోండి..

నేటి కాలంలో మనం తీసుకునే ఆరోగ్యకరమైన ఆహారంలో పండ్లు చాలా ముఖ్యమైనవి. ఆ పండ్లను పక్వానికి తెచ్చేందుకు లెక్కలేనన్ని రసాయనాలు కలుపుతారని అక్కడక్కడ వింటుంటాం. ఆ భయంతోనే సగం మంది పండ్లు తినడం మానేశారు.మీ ఇంట్లోనే మీ కళ్ల ముందు పండ్లను పండించడాన్ని ఎవరు ఇష్టపడరు? అయితే ఇంట్లో ఎలాంటి పండ్లను పెంచుకోవచ్చు అనేది మీ తదుపరి ప్రశ్న. సమాధానం మరియు దానిని ఎలా అభివృద్ధి చేయాలనే చిట్కాలను తెలుసుకోవడానికి ఈ కథనాన్ని పూర్తిగా చదవండి.ఇది మొదటి నుండి పండు వేలాడదీసే వరకు మీ పండ్ల మొక్కకు మద్దతునిచ్చే కంటైనర్. కాబట్టి మీ పండు కోసం ట్యాంక్‌ను ఎన్నుకునేటప్పుడు, మీరు ట్యాంక్ పరిమాణం మరియు బరువును గుర్తుంచుకోవాలి. మొక్కలను సాధారణంగా 8 అంగుళాల కుండీలలో పెంచుతారు. అదే సమయంలో, పొడవైన మొక్కలు 36-37 అంగుళాల వరకు విస్తృత కుండలను ఉపయోగిస్తాయి.తెల్ల జుట్టును నల్లగా మార్చే న్యాచురల్ హెయిర్ ప్యాక్ లు ..!!తెల్ల జుట్టును నల్లగా మార్చే న్యాచురల్ హెయిర్ ప్యాక్ లు ..!!పండ్ల రకాలు కోసం ఎరువులు సిద్ధం చేసినప్పుడు, అది సరైన నిష్పత్తిలో ఉండాలి. అలాగే మంచి వెంటిలేషన్ మరియు డ్రైనేజీ వ్యవస్థను కలిగి ఉండాలి. సాధారణంగా ఉపయోగించే పాటింగ్ మట్టిలో నిజమైన మట్టి ఉండదు, కానీ కంపోస్ట్ చేసిన నేలలా కనిపిస్తుంది.మీరు అదే సమయంలో మీ స్వంత కంపోస్ట్‌ను కూడా తయారు చేసుకోవచ్చు. క్యూబిక్ అడుగుకు పీట్ నాచు లేదా పైన్ బెరడు తీసుకోండి. శంఖాకార ఫ్లాస్క్‌లో ఖనిజాలను కలపండి మరియు కదిలించండి.కుండీలలో పండించే పండ్లను అధిక నీటిని ఉపయోగించి పెంచవచ్చు. అదే సమయంలో పూర్తిగా రూట్ చేరుకోవడానికి జాగ్రత్త తీసుకోవాలి. అదే సమయంలో, కుండలలోని రంధ్రాల ద్వారా నీరు వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలి.ట్యాంక్‌లో పెరిగిన ఏదైనా మూలాలు పెరుగుతున్నప్పుడు ట్యాంక్ నుండి బయటకు వచ్చే అవకాశం ఎక్కువ. మూలాలకు చోటు లేనప్పుడు రూట్ బాల్స్ నీరు గట్టిపడతాయి. ఇది పండ్ల మొక్కల పెరుగుదలను ప్రభావితం చేయడమే కాకుండా పండ్ల ఉత్పత్తిని కూడా బాగా ప్రభావితం చేస్తుంది. అటువంటి పరిస్థితులలో రూట్ కత్తిరింపు ఉపయోగించబడుతుంది.అలాగే మీరు కత్తిరించే మూలాలకు మొక్క బరువును సర్దుబాటు చేయాలి, కాబట్టి మొక్క యొక్క పైభాగంలో మూడవ భాగాన్ని కత్తిరించాలి. ఆ తర్వాత మొక్కను అరచేతిలో నుంచి బయటకు తీయాలి. 2 లేదా 3 అంగుళాలకు మించకుండా గట్టి కత్తెరతో కత్తిరించండి. ఆ తర్వాత మొక్కను తిరిగి కుండలో వేయాలి. ఇది సరిగ్గా జరిగితే, ఇంటి లోపల పంటలను పండించడం సాధ్యమవుతుందిపండ్ల మొక్కలను సూర్యరశ్మి అందుబాటులో ఉన్నప్పుడు ఆరుబయట మరియు చలికాలంలో ఇంటి లోపల ఉంచాలి. చలికాలంలో పండ్ల మొక్కలను బయట ఉంచాల్సి వస్తే వాటికి అవసరమైన సూర్యరశ్మి అందేలా చూసుకోవాలి.మొక్కలను ఇంటి లోపల మరియు ఆరుబయట మార్పిడి చేసేటప్పుడు సహనంతో ఉండాలి. అదేవిధంగా పండ్ల మొక్కలను ఇంట్లోకి తీసుకురావడానికి ముందు ఆకులపై ఉండే దుమ్ము, ధూళిని ఇంట్లోకి తీసుకెళ్లాలి. అవసరమైతే, మొక్కను నాటడానికి ముందు పురుగుమందుతో పిచికారీ చేయండి.పండ్ల మొక్కలు లేదా పండ్ల చెట్లకు ఇంటి లోపల ఉన్నప్పుడు ఎక్కువ నీరు అవసరం లేదు. అదే సమయంలో, దానిని పొడిగా ఉంచవద్దు. వసంతకాలం వరకు చల్లగా మరియు నిద్రాణంగా ఉంచడం వల్ల తక్కువ సూర్యకాంతి అవసరం.కానీ మీరు పండ్లను ఇంటి లోపల పండించాలనుకుంటే, సూర్యరశ్మి అవసరం. ఎండాకాలంలో ఇంటి లోపల పొడి గాలి ఉంటుంది. ఇది పండ్ల మొక్కల నుండి ఆకులను కోల్పోతుంది.

# గడ్డు కాలం.. మంచి రోజులు వస్తాయి! కేకేఆర్ స్టార్ ట్వీట్ వైరల్.. మనకెందుకు భయ్యా!



ఐపీఎల్-2023లో అదరగొట్టిన యువ బ్యాటర్లు యశస్వి జైశ్వాల్.. మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్న తిలక్ వర్మ తొలిసారి భారత టీ20 జట్టులో చోటు దక్కించుకున్నారు.వెస్టిండీస్‌తో టీ20 సిరీస్ ఆడనున్న టీమిండియాకు ఎంపికయ్యారు. క్యాష్ రిచ్ లీగ్ పదహారో ఎడిషన్‌లో యశస్వి రాజస్తాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన విషయం తెలిసిందే.ఈ ముంబై బ్యాటర్ ఆడిన 14 మ్యాచ్‌లలో కలిపి మొత్తం 625 పరుగులు సాధించాడు. ఇందులో ఓ సెంచరీ కూడా ఉండటం విశేషం. ఇక హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ విషయానికొస్తే.. ముంబై ఇండియన్స్‌కు ఆడిన అతడు 11 మ్యాచ్‌లలో 343 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 84 నాటౌట్.ఈ క్రమంలో వీరిద్దరు భారత జట్టులో చోటు దక్కించుకోవడం విశేషం. అయితే, టీ20 సిరీస్ జట్టులో స్థానం ఆశించిన టీమిండియా యువ ఓపెనర్, చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్, కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫినిషర్ రింకూ సింగ్, పంజాబ్ కింగ్స్ వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మకు మాత్రం సెలక్టర్లు మొండిచేయి చూపారు.దీంతో అభిమానులు సెలక్టర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రింకూ విషయంలో వివక్ష చూపిస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా సెలక్టర్ల తీరును తప్పుబడుతున్నారు. ఇదిలా ఉ ంటే.. కేకేఆర్ కెప్టెన్ నితీశ్ రాణా చేసిన పోస్టు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారింది.గతంలో టీమిండియాకు ఆడిన నితీశ్ తాజా ట్వీట్ చూస్తుంటే.. తాను కూడా జట్టులో చోటు ఆశించినట్లు తెలుస్తోంది. "గడ్డు కాలమే మంచి రోజులకు పునాది వేస్తుంది" అన్న అర్థంలో ఉన్న కోట్‌ను అతడు పంచుకున్నాడు. ఇందుకు స్పందనగా కొంతమంది నితీశ్‌కు మద్దతుగా నిలుస్తుంటే.. మరికొందరు మాత్రం ట్రోలింగ్‌కు దిగారు."రింకూ వంటి ప్రతిభ ఉన్న ఆటగాళ్లకే దిక్కులేదు భయ్యా! రుతురాజ్‌ను కూడా పక్కనపెట్టారు. ఇక నీ గురించి ఏం ఆలోచిస్తారు? బుద్ధిగా కేకేఆర్‌కు ఆడుకో! అనవసరంగా ఆశలు పెంచుకుంటే.. భంగపాటు తప్పదు" అని నితీశ్‌ను ఉద్దేశించి కామెంట్లు చేస్తున్నారు.కాగా కేకేఆర్ తరపున ఐపీఎల్-2023లో రింకూ సింగ్ 14 మ్యాచ్‌లలో 474 పరుగులు చేయగా.. కోల్‌కతా సారథి నితీశ్ రాణా 413 పరుగులు సాధించాడు. ఇక ఢిల్లీకి చెందిన 29 ఏళ్ల రాణా.. 2021లో శ్రీలంకతో వన్డే మ్యాచ్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు.అదే ఏడాది టీమిండియా తరపున టీ20లలోనూ అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ భారత్ తరపున ఒక వన్డే, 2 టీ20 మ్యాచ్‌లు ఆడి వరుసగా 7, 15 పరుగులు మాత్రమే చేశాడు.విండీస్‌తో టి20 సిరీస్‌కు భారత జట్టు:ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శుబ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ (వైస్ కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా (కెప్టెన్), అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఉమ్రాన్ మాలిక్, అవేష్ ఖాన్, ముఖేష్ కుమార్.

# కంగ్రాట్స్ తిలక్.. అక్కడ కూడా దుమ్మురేపాలి: రాయుడు






వెస్టిండీస్ టీ20 సిరీస్‌కు హైదారాబాద్ యువ ఆటగాడు తిలక్ వర్మ ఎంపికయ్యాడు. ఈ సిరీస్ కోసం బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన 15 మంది సభ్యుల జట్టులో తిలక్ వర్మకు చోటు దక్కింది.కొన్నేళ్లుగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తూ.. ఐపీఎల్‌లో చెలరేగడంతో తిలక్ వర్మకు సెలెక్టర్లు పిలుపునిచ్చారు.గత రెండు ఐపీఎల్ సీజన్‌లలో కూడా తిలక్ వర్మ అద్భుతమైన ప్రదర్శరన కనబరిచాడు. గతేడాది సీజన్‌లో 14 మ్యాచ్‌లాడిన తిలక్.. 36.09 సగటుతో 303 పరుగులు చేసి ముంబై తరపున రెండో అత్యధిక పరుగుల చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ ఏడాది సీజన్‌లో కూడా అతడు అదరగొట్టాడు. 11 మ్యాచ్‌ల్లో 42.87 సగటుతో 343 పరుగులు సాధించాడు.ఇక తొలిసారి భారత జట్టుకు ఎంపికైన తిలక్ వర్మకు టీమిండియా మాజీ ఆటగాడు అంబటి రాయుడు అభినందనలు తెలిపాడు. "భారత జట్టుకు ఎంపికైనందుకు హృదయపూర్వక అభినందనలు. ప్రతీ ఫార్మాట్‌లో టీమిండియా తరపున అద్భుతంగా రాణిస్తావని ఆశిస్తున్నాను. ఆల్ ది బెస్ట్ తిలక్" అంటూ రాయుడు ట్వీట్ చేశాడు.అదే విధంగా టీమిండియా విధ్వంసకర ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ కూడా తిలక్ వర్మ ఎంపికపై స్పందిచాడు. "తొలిసారి భారత టీ20 జట్టుకు ఎంపికైనందుకు అభినందనలు. తిలక్ జట్టులోకి రావడం పట్ల చాలా సంతోషంగా ఉన్నా. అతనితో ఆడేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నా" అని సూర్య ట్విటర్‌లో పేర్కొన్నాడు.విండీస్‌తో టి20 సిరీస్‌కు భారత జట్టు: ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శుబ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ (వైస్ కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా (కెప్టెన్), అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఉమ్రాన్ మాలిక్, అవేష్ ఖాన్, ముఖేష్ కుమార్.

# ఇంగ్లండ్ స్టార్‌కు కళ్లు చెదిరే మొత్తం.. అవి డబ్బులా ఇంకేమైనా!



ఫుట్‌బాల్‌లో జెర్సీ నెంబర్-7 అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో. ప్రస్తుత తరంలో ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్స్‌లో రొనాల్డో ఒకడిగా కొనసాగుతున్నాడు.ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఆటగాడిగానూ రికార్డు సృష్టించాడు. కాగా ఫుట్‌బాల్ జెర్సీ నెంబర్ 10కు ఎంత క్రేజ్ ఉందో.. ఏడో నెంబర్‌కు కూడా అంతే.రొనాల్డో కంటే ముందు ఇంగ్లండ్ ఫుట్‌బాల్ స్టార్ డేవిడ్ బెకహమ్ మాత్రమే ఏడు నెంబర్ జెర్సీ ధరించాడు. తాజాగా బుధవారం చెల్సియా క్లబ్ ఫుట్‌బాల్ స్టార్ మాసన్ మౌంట్ మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్‌కు సంతకం చేశాడు. అతని ధర తెలిస్తే మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. ఏకంగా 55 మిలియన్ పౌండ్స్(ఇండియన్ కరెన్సీలో దాదాపు రూ. 577 కోట్ల పైమాటే). కళ్లు చెదిరే మొత్తానికి అమ్ముడయిన మాసన్ మౌంట్‌కు రొనాల్డో జెర్సీ నెంబర్ (7)ను మాంచెస్టర్ యునైటెడ్ గిఫ్ట్‌గా అందించింది. ఇకపై మాసన్ మౌంట్ మాంచెస్టర్ క్లబ్ తరపున ఏడో నెంబర్ జెర్సీతో బరిలోకి దిగనున్నాడు.ఇక మాసన్ మౌంట్ చెల్సియాతో తన సీనియర్ ఫుట్‌బాల్ క్లబ్ కెరీర్‌ను ప్రారంభించాడు. 2017-19 మధ్య విటెస్సే, డెర్బీ కౌంటీ తరపున ప్రాతినిధ్యం వహించాడు. అనంతరం చెల్సియాకు తిరిగి వచ్చిన మాసన్ మౌంట్ నిలకడైన ఆటతీరుతో స్టార్ ఆటగాడిగా గుర్తింపు పొందాడు. అంతర్జాతీయంగా ఇంగ్లండ్ తరపున జఇఈం ఛాంపియన్స్ లీగ్ , జఇఈం సూపర్ కప్ ,2021లో ఈఎఈం ప్రపంచకప్‌లో ప్రాతినిధ్యం వహించాడు. 2020-21, 2021-22 సీజన్‌లలో మాసన్ మౌంట్ చెల్సియా ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.

# మూడో టెస్టు.. టాస్ గెలిచిన ఇంగ్లండ్.. బజ్‌బాల్‌ను పక్కనబెడుతుందా?



యాషెస్ సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు మొదలైంది. లీడ్స్ వేదికగా ప్రారంభమైన మూడో టెస్టులో ఇంగ్లండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.ఇప్పటికే తొలి రెండు టెస్టులు ఓడి 0-2తో వెనుకబడిన ఇంగ్లండ్ మూడో టెస్టులో గెలవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం మూడో టెస్టులోనూ విజయం సాధించి సిరీస్‌ను గెలవాలని చూస్తోంది.యాషెస్ సిరీస్‌కు ముందు బజ్‌బాల్ ఆటతో ఆసీస్‌కు కళ్లెం వేస్తామని పేర్కొన్న స్టోక్స్ సేన ఆటకు వచ్చేసరికి పూర్తిగా చతికిలపడింది. బజ్‌బాల్ దూకుడు కొనసాగించాలన్న తపనతో చేతులు కాల్చుకున్న ఇంగ్లండ్ కనీసం మూడో టెస్టులోనైనా దానిని పక్కనబెడితే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇక మూడో టెస్టుకు ఆస్ట్రేలియా జట్టులో రెండు మార్పులు జరగ్గా.. ఇంగ్లండ్ మూడు మార్పులతో బరిలోకి దిగుతుంది. కామెరాన్ గ్రీన్ స్థానంలో మిచెల్ మార్ష్ తుదిజట్టులోకి రాగా.. గాయపడ్డ నాథన్ లియోన్ స్థానంలో టాడ్ మర్ఫీ వచ్చాడు. ఇక ఇంగ్లండ్ జట్టులో అండర్సన్ స్థానంలో మార్క్ వుడ్‌ను తీసుకోగా.. గాయపడ్డ ఓలీపోప్ స్థానంలో మోయిన్ అలీ.. జోష్ టంగ్ స్థానంలో క్రిస్ వోక్స్ తుదిజట్టులోకి వచ్చారు.ఆస్ట్రేలియా (ప్లేయింగ్ ఎలెవన్): డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుషేన్, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ(వికెట్ కీపర్), పాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, టాడ్ మర్ఫీ, స్కాట్ బోలాండ్ఇంగ్లండ్ (ప్లేయింగ్ ఎలెవన్): జాక్ క్రాలీ, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జో రూట్, జానీ బెయిర్‌స్టో(వికెట్ కీపర్), బెన్ స్టోక్స్(కెప్టెన్), మోయిన్ అలీ, క్రిస్ వోక్స్, మార్క్ వుడ్, ఆలీ రాబిన్సన్, స్టువర్ట్ బ్రాడ్

# అతడిని ఎందుకు సెలక్ట్ చేశారు.. ఏం చేశాడని! పాపం రుత్‌రాజ్

వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ బుధవారం ఎంపిక చేసింది. అయితే ఈ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టుపై మాజీ క్రికెటర్‌లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ జట్టులో ఐపీఎల్ హీరో రింకూ సింగ్, యువ ఓపెనర్ రుత్‌రాజ్ గైక్వాడ్‌లకు చోటు దక్కలేదు. వీరిద్దరికి టీ20 జట్టులో చోటు దక్కుతుందని అంతా భావించారు.కానీ సెలక్టర్లు మాత్రం వారిని పరిగణలోకి తీసుకోలేదు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా ఆసక్తికర వాఖ్యలు చేశాడు. ముఖ్యంగా అద్భుతమైన ఫామ్‌లో ఉన్న రుత్‌రాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేయకపోవడాన్ని ఆకాష్ చోప్రా తప్పుబట్టాడు. అదే విధంగా టీ20 జట్టులో కూడా చోటు దక్కించుకున్న యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు."ప్రతీ సిరీస్‌కు జట్టు ఎంపిక చేసినప్పుడు ఎవరో ఒక ఆటగాడికి అన్యాయం జరుగుతోంది. దాని గురించి కొన్ని రోజులు పాటు చర్చనడుస్తోంది. ఇప్పుడు విండీస్ సిరీస్ వంతు వచ్చింది. విండీస్‌తో టీ20 సిరీస్‌కు సెలక్టర్లు ముగ్గురు ఓపెనర్లు ఎంపిక చేశారు. కానీ రుతురాజ్ గైక్వాడ్‌కు మాత్రం చోటు దక్కలేదు. సెలక్టర్లు నిర్ణయం నన్ను ఆశ్చర్యపరిచింది.ఎందుకంటే అతడు ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కాబట్టి కిషన్ స్థానంలో రుత్‌రాజ్‌ను ఎంపిక చేయాల్సింది. కిషన్ గత కొంత కాలంగా టీ20ల్లో రాణించలేకపోతున్నాడు. ఐపీఎల్‌లో కూడా విఫలమయ్యాడు. ఇక యశస్వి జైస్వాల్ ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఒక సంచలనం.అతడు ఐపీఎల్‌లో కూడా అద్భుతంగా రాణించాడు. అదే జోరును విండీస్ టూర్‌లో కూడా కొనసాగిస్తాడని భావిస్తున్నాను. డొమినికా టెస్టుతో జైశ్వాల్ డెబ్యూ చేసే అవకాశం ఉందని" తన యూట్యూబ్ ఛానల్‌లో చోప్రా పేర్కొన్నాడు.




# స్టార్ క్రికెటర్ షాకింగ్ నిర్ణయం.. అర్ధాంతరంగా రిటైర్మెంట్ ప్రకటన

బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్, ఆ దేశ వన్డే జట్టు కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ షాకింగ్ నిర్ణయం తీసుకు?న్నాడు. వరల్డ్‌కప్‌కు మరో మూడు నెలల సమయం మాత్రమే ఉన్న తరుణంలో అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు.తన నిర్ణయాన్ని తక్షణమే అమల్లోకి తేవాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డును కోరాడు. తమీమ్ తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయం క్రికెట్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారింది.నిన్న (జులై 5) స్వదేశంలో



ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడిన తమీమ్.. తన సన్నిహితులకు కూడా సమాచారం ఇవ్వకుండా రిటైర్మెంట్ ప్రకటన చేసినట్లు తెలుస్తుంది. తమీమ్ ఆకస్మిక నిర్ణయానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. 34 ఏళ్ల తమీమ్ తన 16 ఏళ్ల కెరీర్‌ను అర్ధంతరంగా ముగించడంతో బంగ్లాదేశ్ అభిమానులు అవాక్కవుతున్నారు.బంగ్లా తరపున 70 టెస్టులు, 241 వన్డేలు, 78 టీ20లు ఆడిన తమీమ్.. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. లెఫ్ట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటర్ అయిన తమీమ్.. టెస్టుల్లో 10 సెంచరీలు, 31 అర్ధసెంచరీల సాయంతో 5134 పరుగులు.. వన్డేల్లో 14 సెంచరీలు, 56 అర్ధసెంచరీల సాయంతో 8313 పరుగులు.. టీ20ల్లో సెంచరీ, 7 అర్ధసెంచరీల సాయంతో 1758 పరుగులు చేశాడు. బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో తమీమ్ అత్యుత్తమ ఆటగాడిగా పేరుగాంచాడు.




# ద్రాక్షరామలో 'ఖుషీ' క్లైమాక్స్.. ప్రేక్షకులకు ఊహాకందనిదా?



విజయ్ దేవరకొండ-సమంత జంటగా శివ నిర్వాణ దర్శకత్వంలో ' ఖుషీ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. శివ మార్క్ రొమాంటిక్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా రూపొందుతుంది. ఆయన కథల్లో ఉండే సహజత్వం..భావోద్వేగ పూరిత అంశాలు హైలైట్ కానున్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాకి మంచి హైప్ క్రియేట్ అవుతుంది. లీకైన మేకింగ్ వీడియోల్లో విజయ్-సమంత జోడీ ఎంతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ సినిమా చివరి షెడ్యూల్ ద్రాక్షరామ పరిసారల్లో ప్రారంభమైంది.ఈ వారంలోనే షెడ్యూల్ పూర్తవుతుంది. దీంతో షూటింగ్ మొత్తం పూర్తయినట్లే. ప్రస్తుతం సమంత-విజయ్ లపై కీలక క్లైమాక్స్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇవి ప్రేక్షకులకు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతాయని చిత్రవర్గాలు చెబుతున్నాయి. సినిమాలో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఒకటి ఉంటుందని.ఆట్విస్ట్ తో ప్రేక్షకులు కంట కన్నీరు కారుతుందిట. ఇద్దరి ప్రేమికుల మధ్య ఎడబాటును చెబుతూనే! ఆ సన్నివేశం లో ఊహించని ఘటన చోటు చేసుకోవడం! ప్రేక్షకులు ఒక్కసారిగా భావోద్వేగానికి గురవుతారుట.ఆసీన్ రియల్ లైఫ్ ప్రేమికులతో పాటు....ప్రేమ బంధంలో ఉన్న ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా ఉంటుందిట. ఆ సన్నివేశాన్ని ఎంతో వాస్తవికంగా ఉంటుందిట. కల్పిత కథ అయినా...వాస్తవ జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు ఆ సన్నివేశానికి స్ఫూర్తి అట.ఇలాంటి సీన్స్ తెరకెక్కించడంలో శివ నిర్వాణ ఉద్దండుడు. ప్రేక్షకులకు తన సినిమాల్ని ఎమోషనల్ గా కనెక్ట్ చేస్తాడు. విభిన్న నేపథ్యాలు కలిగిన ఓ అబ్బాయి..అమ్మాయి మధ్య సాగే ప్రేమ కథ ఇది. ' నిన్నుకోరి'..'మజిలి' లాంటి సినిమాలు అంత పెద్ద సక్సస్ సాధించాయంటే! కేవలం ఎమోషన్ తోనే అది సాధ్యమైంది. తాజాగా మరోసారి అదే సెంటిమెంట్ ని 'ఖుషీ'లోనూ వర్కౌట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'నా రోజా నువ్వే' అంటూ సాగే పాట సంగీత ప్రియుల్ని..ప్రేమికుల్ని ఆకట్టుకుంటోంది. తొలి లిరికల్ సాంగ్ గా శ్రోతల ముందుకొచ్చిన పాట ఆద్యంతం అలరిస్తోంది. రెండవ పాటని షూటింగ్ పూర్తయిన వెంటనే రిలీజ్ చేస్తారుట.



# ఇండియన్ సినిమా పరువు తీసింది.. బాయ్ కాట్ పీసీ




సాధారణంగా ఇండియన్ ఫిల్మ్ స్టార్స్ కి హాలీవుడ్ లో ఆఫర్లు చాలా తక్కువగా వస్తూ ఉంటాయి. ఒకటి రెండు సినిమాలు లేదా సిరీస్ లు చేసినా కూడా గొప్పే. కానీ ప్రియాంక చోప్రా వరుసగా హాలీవుడ్ లో సినిమాలు సిరీస్ ల్లో నటిస్తూ గ్లోబల్ స్టార్ గా గుర్తింపు దక్కించుకున్న విషయం తెల్సిందే.ఇటీవల ప్రియాంక చోప్రా నటించిన సిటాడెల్ సిరీస్ కి మంచి స్పందన లభించింది. ప్రపంచ వ్యాప్తంగా సిటాడెల్ సిరీస్ కి వస్తున్న ఆదరణ నేపథ్యంలో ఆమె పై మరింతగా అభిమానం చూపిస్తున్న వారు ఉన్నారు. అయితే ఇదే సమయంలో ఆమె పాత వీడియో ఒకటి వైరల్ అవ్వడంతో ఆమెను తీవ్రంగా విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు.2016 సంవత్సరంలో జరిగిన ఎమ్మీ అవార్డ్స్ వేడుకలో ప్రియాంక చోప్రా హాజరు అయ్యింది. అంతర్జాతీయ వేదికపై ప్రతిష్టాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న ప్రియాంక చోప్రా ఇండియన్ సినిమా గురించి స్పందించాల్సిందిగా కోరిన సమయంలో... ఇండియన్ సినిమా ల్లో హిప్స్ అండ్ బి... బిస్ గురించే ఉంటుంది. హీరోయిన్స్ వాటిని చూపిస్తే చాలు అన్నట్లుగా ఒక అభిప్రాయం ఉందని సిల్లీగా డాన్స్ చేస్తూ మరీ చెత్తగా మాట్లాడింది.ఇండియన్ సినిమా పరువు తీసే విధంగా ప్రియాంక చోప్రా మాట్లాడింది అంటూ విమర్శలు గుప్పిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఇండియన్ సినిమా గురించి అవమానకరంగా మాట్లాడినందుకు గాను ప్రియాంక చోప్రా ఇండియన్ సినీ ఇండస్ట్రీ నుండి బ్యాన్ చేయాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. పాత వీడియో అయినా కూడా ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. మరి ఈ వీడియోలోని తన వ్యాఖ్యలపై ప్రియాంక చోప్రా ఎలా స్పందిస్తుంది అనేది చూడాలి.

# ఫ్యాన్స్ కి షాకిచ్చిన సమంత.. లాంగ్ బ్రేక్ కి రీజన్ ఏంటి?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల శాకుంతలంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాపై ఆమె చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ మూవీ డిజాస్టర్ గా నిలిచింది. ఈ మూవీ ఇచ్చిన షాక్ నుంచి కోలుకున్న ఆమె ప్రస్తుతం శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషీ మూవీలో నటిస్తోంది. ఈ సినిమా ఇప్పటికే మూడు షెడ్యూల్స్ పూర్తి చేసుకోగా ప్రస్తుతం చివరి షెడ్యూల్ జరుగుతోంది. మరి కొద్ది రోజుల్లో ఈ మూవీ షూటింగ్ పూర్తౌతోంది.ఈ మూవీ తర్వాత సమంత చేతిలో సిటాడెల్ ఇండియన్ వర్షన్ వెబ్ సిరీస్ మాత్రమే ఉంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సినిమాలు కూడా ఎంచుకోలేదు. శాకుంతలం డిజాస్టర్ కావడంతో తర్వాత ఎంచుకునే సినిమాల విషయంలో ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని అందుకే ఏవీ ఒకే చెప్పలేదని ప్రచారం జరిగింది.కానీ ఈ విషయంలో ఆమె తాజాగా ఓ న్యూస్ చెప్పి షాకిచ్చారు. తాను దాదాపు సంవత్సరం పాటు సినిమాలకు బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నట్లు ఆమె చెప్పడం విశేషం.ఈ లోగా కమిట్ అయిన సినిమాల షూటింగ్ మాత్రం ఆమె పూర్తి చేయనున్నారు. దీనికి కారణం కూడా ఉంది.శాకుంతలం సినిమా విడుదలకు ముందు సమంత అనారోగ్యానికి గురైంది. ఆ తర్వాత కోలుకొని ఖుషీ షూటింగ్ లో పాల్గొంది.అయితే ఇప్పుడు ఆమె తన ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని అనుకుంటున్నారట. దాని కోసం లాంగ్ బ్రేక్ తీసుకుంటున్నారు. ఆరోగ్యం నుంచి పూర్తి గా కోలుకున్న తర్వాతే ఆమె మళ్లీ సినిమాలను ఎంచుకోవాలని అనుకుంటున్నారట.

# మహేష్ 89 రోజులు.. ఎన్టీఆర్ 416 రోజులు.. పవన్ ఆరున్నర గంటలు



పవన్ కళ్యాణ్ మరో అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకున్నాడు. ఇప్పటికే ట్విట్టర్ లో ఉన్న పవన్ కళ్యాణ్ ఇన్ స్టా గ్రామ్ లో కూడా ఉండాలి అంటూ అభిమానులు చాలా కాలంగా కోరుకుంటున్నారు. పవన్ తన సినిమాలకు సంబంధించిన విషయాలను పెద్దగా షేర్ చేయడు. కానీ పార్టీకి సంబంధించిన విషయాలను మరియు తన వ్యక్తిగత విషయాలను ట్విట్టర్ ద్వారా షేర్ చేస్తూ ఉంటాడు.సోషల్ మీడియాలో పెద్దగా ఉండని పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఇన్ స్టా గ్రామ్ లో ఎంట్రీ ఇవ్వడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పవన్ కళ్యాణ్ ఇన్ స్టా గ్రామ్ లో ఎంట్రీ ఇచ్చాడు అనే వార్త తెలిసిన వెంటనే పెద్ద ఎత్తున అభిమానులు మరియు జనసేన పార్టీ కార్యకర్తలు ఆయన్ను ఫాలో అవ్వడం మొదలు పెట్టారు.ఇన్ స్టా గ్రామ్ లో 1 మిలియన్ ఫాలోవర్స్ ను దక్కించుకోవడం కు గతంలో స్టార్స్.. సెలబ్రెటీలు చాలా సమయం తీసుకునే వారు. మహేష్ బాబు ఇన్ స్టా లో 1 మిలియన్ ఫాలోవర్స్ ను సొంతం చేసుకోవడానికి 89 రోజులు పట్టింది. ప్రభాస్ కు కేవలం 23 రోజులు మాత్రమే పట్టింది. ఎన్టీఆర్ కు ఏకంగా 416 రోజులు పట్టింది. ఇక రామ్ చరణ్ కి 74 రోజులు అల్లు అర్జున్ కు 184 రోజులు పట్టింది .ఎంట్రీ ఇచ్చిన సమయం ను బట్టి మిలియన్ మార్క్ చేరుకోవడానికి సమయం పట్టింది. ప్రస్తుతం ఉన్న సోషల్ మీడియా అవగాహణ నేపథ్యం లో పవన్ కళ్యాణ్ ఇన్ స్టా లో ఎంట్రీ ఇచ్చిన 380 నిమిషాల్లో(ఆరున్నర గంటలు) 1 మిలియన్ ఫాలోవర్స్ ను సొంతం చేసుకోవడం జరిగింది.హీరోగా... జనసేన పార్టీ అధినేతగా పవన్ కళ్యాణ్ తెలుగు రాష్ట్రాల్లో మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. అందుకే ఇన్ స్టా లో ఎంట్రీ ఇచ్చిన గంటల్లోనే మిలియన్ మంది ఫాలో అయ్యారు. అంతే కాకుండా రెండు మిలియన్ల ఫాలోవర్స్ కు కూడా చేరువ అవుతున్నారు.

# ఫ్యాన్స్కు హీరో నిఖిల్ క్షమాపణలు

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'స్పై'. ఈ చిత్రానికి భారీ ఓపెనింగ్స్ దక్కిన విషయం తెలిసిందే. టాక్ రివ్యూస్ పక్కనపెడితే మొదటి రోజే ఈ చిత్రం రూ.11 కోట్లకు పైగా గ్రాస్ వచ్చినట్టు మూవీటీమ్ అధికారికంగా ప్రకటించింది. కానీ ఈ కథన అంతగా ఆకట్టుకోకపోవడంతో ఈ సినిమా రెండో రోజు నుంచి డీలా పడిపోయింది.ఈ క్రమంలో నిఖల్.. దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులకు తన అభిమానులకు క్షమాపణలు తెలిపారు. సోషల్మీడియాలో ఓ లాంగ్ నోట్ను రిలీజ్ చేసి తన బాధను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సినిమా అన్ని భాషల్లో రిలీజ్ కాకపోవడంపై కూడా మాట్లాడారు. అందుకు తాను చింతిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇకపై అలా జరగకుండా ఉండేలా చూసుకుంటానని వెల్లడించారు."నా కెరీర్లో బాక్సాఫీస్ వద్ద అత్యధిక ఓపెనింగ్స్ను అందించినందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు. నాపై మీరు ఇంత నమ్మకం ఉంచినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. కాంట్రాక్ట్/కంటెంట్ డీలే సమస్యల కారణంగా.. దేశవ్యాప్తంగా అన్నీ భాషల్లో సినిమాను విడుదల చేయలేకపోయాం. అది నాకెంతో బాధనిచ్చింది. ఓవర్సీస్లోనూ 350 వరకు తెలుగు ప్రీమియర్ షోలు రద్దయ్యాయి.హిందీ కన్నడ తమిళం మలయాళ ప్రేక్షకులందరికీ నేను క్షమాపణలు తెలియజేస్తున్నాను. తర్వాత రాబోయే 3 చిత్రాలు అన్ని భాషల్లో థియేటర్లలో పర్ఫెక్ట్గా అనుకున్న సమయానికి రిలీజ్ అవుతాయని మాట ఇస్తున్నాను. నాపై నమ్మకం ఉంచిన ప్రతి తెలుగు సినీ ప్రేమికుడికి కూడా మాట ఇస్తున్నాను. ఇక నుంచి నాణ్యత విషయంలో అస్సలు రాజీపడను. అదీ ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా కూడా. ఓ మంచి క్వాలిటీ సినిమాను మీకు అందిస్తాను" అని నిఖిల్ అన్నారు.ఇకపోతే ఈ సినిమా నిఖిల్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం. ఎడిటర్ గ్యారీ బిహెచ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. కె.రాజ శేఖర్ రెడ్డి నిర్మించారు. ఐశ్వర్య మేనన్ కథానాయికగా నటించింది. శ్రీచరణ్ పాకాల స్వరాలందించారు.




# 'బలగం' అవార్డుల సెంచరీ..




గతంలో ఓ సినిమాను హిట్ అయిందని లెక్కించేందుకు 100 రోజులు 100 సెంటర్లు ఆడింది అనే వాళ్లు. ఇప్పుడు రూ.100 కోట్ల క్లబ్లో చేరిందా లేదా అని చూస్తున్నారు. అయితే ఇప్పుడా ట్రెండ్తో పాటు ఎన్నో అవార్డులను అందుకునేది కూడా లెక్కించే పరిస్థితి వచ్చేట్టు ఉంది.అందుకు కారణం 'బలగం'. ఎందుకంటే తాజాగా ఈ సినిమా గురించి దర్శకుడు వేణు ఎల్దండి చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం వైరల్గా మారింది. 'బలగం' చిత్రానికి ఏకంగా 100కు పైగా అంతర్జాతీయ అవార్డులు వచ్చాయట. వివరాల్లోకి వెళితే..ఓ చిత్రం హిట్ అవ్వాలంటే మంచి కంటెంట్ ఉన్న స్టోరీ ఉండాలి ఆ కథ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఉండాలి. అప్పుడే అది ఆడియెన్స్ మనసులను తాకుతుంది. అలాంటి సినిమానే 'బలగం'. కమెడియన్ వేణు ఎల్దండి దర్శకుడిగా మారి తీసిన సినిమా ఇది. ఇది మార్చి 3న విడుదలై ఇప్పటికీ రికార్డులను సృష్టిస్తోంది. ఈ చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కడంతో పాటు వరుసగా అవార్డుల వస్తున్నాయి.ఈ క్రమంలోనే తాజాగా బలగం సినిమా ఓ అరుదైన ఘనతను అందుకుంది. ఈ చిత్రం వందకు పైగా అంతర్జాతీయ అవార్డులను అందుకున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. "మా ప్రయాణానికి అద్భుతమైన గుర్తింపు. గతంలో ఓ సినిమా 100 రోజులు ఆడేది ఆ తర్వాత 100 సెంటర్లలో సినిమాలు ఆడేవి ఆ తర్వాత 100 కోట్ల వసూళ్లు చేసే సినిమాలు వచ్చాయి. ఇప్పుడు మేము 100 కు పైగా అంతర్జాతీయ అవార్డులను పొందిన చిత్రాన్ని ఘనతను అందుకున్నాం. 'బలగం' మాకు ప్రత్యేకమైన సినిమా" అంటూ పోస్ట్ చేసింది మూవీటీమ్.ఇక ఈ చిత్రంలో ప్రియదర్శి కావ్యా కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాలో తెలంగాణలోని.. ఇంట్లోని ఓ వ్యక్తి చనిపోయినప్పుడు పాటించే ఆచారాలు సంప్రదాయాలను చూపించారు. అలాగే మనషులు రక్త సంబంధీకుల మధ్య కొరవడుతున్న బంధాలకు భావోద్వేగాలను జోడిస్తూ ఎంతో చక్కగా చూపించారు. రూ.3 కోట్ల బడ్జెట్తో రూపొందిన ఈ చిత్రం దాదాపు రూ. 26 కోట్లు వసూలు చేసింది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం దర్శకుడు వేణు రీసెంట్గానే ఓ కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. స్క్రిప్టు పనులు ప్రారంభించినట్టు తెలిపారు.

## ఆ ఇష్టంతోనే మా వాడికి 'నీల్' పేరు పెట్టాం : కాజల్

టాలీవుడ్ తో పాటు ఇతర భాషల్లో కూడా హీరోయిన్ గా రాణించి దాదాపుగా రెండు దశాబ్దాల పాటు ఇండస్ట్రీలో వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్. హీరోయిన్ గా సినిమాల్లో బిజీగా ఉన్న సమయంలోనే ఈ అమ్మడు పెళ్లి పీటలు ఎక్కింది. గౌతమ్ కిచ్లు ను వివాహం చేసుకున్న విషయం తెల్సిందే.కాజల్.. కిచ్లు దంపతులకు నీల్ అనే కొడుకు కూడా ఉన్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ తన కొడుకుకి నీల్ అని పేరు పెట్టడానికి గల కారణం ఏంటి అనే విషయమై స్పందించింది.తనకు చిన్నప్పటి నుండి కూడా పరమేశ్వరుడు మహా శివుడు అంటే భక్తి ఎక్కువ. ఏ పని చేసినా కూడా మహా శివుడిని ప్రార్థిస్తాను అంది.నీలకంతుడు పేరు కలిసే విధంగా నా కొడుకు పేరు పెట్టాలి అనుకున్నాను. అందుకే పిలవడానికి రాయడానికి ఈజీగా ఉంటుందనే ఉద్దేశ్యంతో నీలకంఠుడు షార్ట్ నేమ్ నీల్ గా పెట్టాము అంటూ కాజల్ అగర్వాల్ పేర్కొంది.శివుడు అంటే ఇష్టం ఉండటం వల్ల నీల్ అనే పేరు పెట్టాం. కానీ కొందరు రకరకాలుగా అర్థాలు వెతుకుతున్నారు అంటూ ఆమె పేర్కొంది.ఇక కాజల్ అగర్వాల్ కొడుక్కి జన్మనిచ్చిన వెంటనే మళ్లీ షూటింగ్ కి రెడీ అయ్యింది. హీరోయిన్ గా ప్రస్తుతం ఇండియన్ 2 సినిమా తో పాటు బాలకృష్ణ హీరోగా నటిస్తున్న భగవంత్ కేసరి సినిమాలో కూడా నటిస్తోంది.

## హెచ్డిఎఫ్సి బ్యాంకులో షాట్ సర్క్యూట్

2 ఏసిలు, 1 కంప్యూటర్లు దగ్ధం





ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 6 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని టీఎస్ కాంప్లెక్స్ లో ఉన్న హెచ్ డి ఫ్ సి బ్యాంకులో గురువారం తెల్లవారుఝామున ప్రమాదవశాత్ జరిగిన షాట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ ఖలీల్ మాట్లాడుతూ తెల్లవారుజామున ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంలో 2 ఏసీలు, 1 కంప్యూటర్, 1 కుర్చీ కాలిపోయాయన్నారు. ఖాతాదారులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని తెలిపారు. ఖాతాదారుల డాక్యుమెంట్లు పొందుపరచిన కంప్యూటర్లకు గాని, డాకుమెంట్లకు సంబంధించిన గదికి కానీ, లాకర్ రూమ్ లో కానీ ఇలాంటి ప్రమాదం జరగలేదని అన్నారు. రెండు మూడు రోజులలో యధావిధిగా బ్యాంక్ లావాదేవీలు ప్రారంభిస్తామని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



ఎమ్మిగనూరు టౌన్ జూలై 6 విభారె న్యూస్ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక 23వ వార్డు సచివాలయంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు కోరారని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించమన్నారు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి వార్డులో సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా పయనిస్తున్నామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సీఎం జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, సచివాలయసిబ్బంది, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ఇవ్వాలంటే కమిషన్ ఇవ్వాల్సిందే



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 6 విభారె న్యూస్:-చనిపోయిన కుటుంబాల వారితో వైకాపా నాయకులు శాడిజంగా వ్యవహరిస్తున్నారని తాలూకా బిజెపి బాధ్యతలు భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో పొలం పనులకు వెళ్లి ట్రాక్టర్ బోల్తాపడడంతో ఆ గ్రామానికి చెందిన బొల్లవరం శ్రీదేవి, హుస్సేన్ బీ లు మరణించారు. 2023 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆ కుటుంబాల వారికి ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. చెక్కులు వచ్చిన వారికి చెక్కులు ఇవ్వాలంటే మామూలు ఇవ్వాలని గ్రామ వైకాపా నాయకులు చెబుతున్నారని బాధిత కుటుంబాల వారు తమతో చెప్పారు అన్నారు. ఎమ్మెల్యే ఇంట్లోనే చెక్కు ఉందని, మా మామూలు అందిస్తే చెక్కు ఇప్పిస్తామని సంబంధిత వైకాపా నాయకులు చెబుతున్నారని బాధిత కుటుంబాల వారు తనతో చెప్పడం జరిగిందన్నారు. చనిపోయే కుటుంబాలపై ఇంత శాడిజం ఏమిటని భూమా కిషోర్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే బాదిత కుటుంబాలకు చెక్కులను అందజేయాలని లేకపోతే ఎమ్మెల్యే ఇంటిముందు ధర్నా చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. పది రోజులుగా పల్లెనిద్రలో భాగంగా గ్రామాలలో పర్యటిస్తున్నానని, ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్య అస్తవ్యస్తంగా ఉందని, రోడ్లకు మరమ్మత్తులు లేవని, వీధి దీపాలు లేవని అన్నారు. సర్పంచ్ వ్యవస్థను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. లక్ష రూపాయల పనులను కూడా గ్రామాలలో చేయించుకోలేని పరిస్థితులలో సర్పంచులు ఉన్నారన్నారు. త్రాగునీటి కొళాయిలలో వచ్చేనీరు రంగు మారి వస్తుందని ఆయన అన్నారు. అధికారులు త్రాగునీటి విషయంలో సత్వరమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతోపాటు బిజెపి నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

## కర్నూలు నగరం వై జంక్షన్ మరియు సుందరయ్య జంక్షన్ లో సర్కిల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ



కర్నూలు, జులై 6విభారె న్యూస్ :డి వై ఎఫ్ ఐ,ఐద్వా ఆధ్వర్యంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ తేజకువినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ×ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, నాయకురాలు శిరీష, . డి వై ఎఫ్ ఐ న్యూ సిటీ కార్యదర్శి సూపర్ ఎస్ .హుస్సేన్ భాష, డి వై ఎఫ్ ఐ నాయకులు సూర్య× మాట్లాడుతూ పెరుగుతున్న కర్నూలు నగరంతో పాటు రోజు రోజుకు జనాభా కూడా పెరిగిపోయి ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుందని అన్నారు. మరి ముఖ్యంగా నగరం నడిబొడ్డు అయినటువంటి వై జంక్షన్ నిత్యం ప్రమాదలకు నిలయంగా మారిందని ఈ జంక్షన్ ఒకవైపు కోడుమూరు మరొకవైపు ఉల్చాలకు దారిని విడగోతుందని, ఇక్కడ ఎటువంటి సర్కిల్ లేకపోవడం వలన కొత్త బస్టాండ్ నుండి వచ్చే వాహనదారులు, కోడుమూరు నుండి వచ్చే వాహనదారులు, ఉల్చాల నుండి వచ్చే వాహనదారులు ఈ జంక్షన్ దగ్గరకు వచ్చేసరికి క్రాసింగ్ లో కంట్రోల్ చేసుకోలేక ఢీకొని చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే నిత్యం రద్దీగా ఉండే సుందరయ్య జంక్షన్ లో కూడా కల్లూరు నుంచి వి ఆర్ కాలనీకి వచ్చే వాహనదారులు,వి ఆర్ కాలనీ నుంచి కొత్త బస్టాండ్ కు వెళ్లే వాహనదారులు ఈ జంక్షన్ దగ్గరకు వచ్చేసరికి క్రాసింగ్ లో ప్రమాదాలు జరిగి రోజువారీగా చాలామంది ప్రజలు గాయాల పాలవుతున్నారని వారు వాపోయారు. కాబట్టి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఈ రెండు జంక్షన్ లలో సర్కిల్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని వారు కోరారు. అలాగే సోమిశెట్టి ఎస్టేట్ లో ఇంటర్నల్ డ్రైనేజీ లేకపోవడం వల్ల ఆ ప్రాంతంలో చిన్నపాటి వర్షం వచ్చిన పెద్ద చెరువును తలపించే విధంగా అక్కడ నీళ్లు నిలబడిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సోమిశెట్టి ఎస్టేట్స్ లో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు నివాళి

ఎమ్మిగనూరు టౌన్ జూలై 6 విభారె న్యూస్దళితుల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ సచివాలయాలలో సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి , జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దళితుల అభ్యున్నతికి ఆయన ఎంతో పాటు పడ్డారని ప్రశంసించారు అనంతరం జి ఎస్ డబ్ల్యూ ఎస్ క్యాంపు ద్వారా తమకు అవసరమైన డాక్యుమెంట్లు సర్టిఫికెట్లు కొరకు అప్లై చేసుకున్న లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు ఎలాంటి సేవ రోషం లేకుండా అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సేవలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ , కమిషనర్ గంగిరెడ్డి ,వార్డు కౌన్సిలర్లు, అధికారులు ,నాయకులు ,పాల్గొన్నారు.



## మాటిచ్చి మోసం చేస్తారా ....!



సీఎం గారికి నిరుద్యోగుల ఆవేదన పట్టదా....?

ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలి ....!

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

శ్రీనివాసులు కారుమంచి

కర్నూలు, జులై 6విభారె న్యూస్ : నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి నిరుద్యోగుల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చి నేడు ఇచ్చిన మాటను తప్పి మాట మార్చను మడమ తిప్పను అంటూనే సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమతిప్పరని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో నిరుద్యోగ బేరీలు యువభేరీలు నిర్వహించిన మీరు ఈరోజు అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను కలిసే అవకాశం కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరమని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచి లు విమర్శించారు. రాష్ట్రంలోవివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత యువజన సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు కారుమంచిలి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2 ,35,794/- ఉద్యోగాలు భర్తీ చేస్తామని అందుకోసం ప్రతి సంవత్సరం జనవరిలో ఉద్యోగ ప్రకటనల కాలపట్టిక ( జాబ్ క్యాలెండర్) ప్రకటిస్తామని జగన్ మోహన్ రెడ్డి మాటిచ్చి మోసం చేసారని, కాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. అధికారంలోకి వచ్చాక గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాలు, కరోనా కాలంలో వైద్య శాఖ లో కొన్ని, అరకొర ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిలో కొన్ని అవి కూడా అధికార పార్టీ వారికి అమ్ముకున్నారన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా 4594 మాత్రమే భర్తీ చేసింది కానీ ఖాళీగా ఉన్న ఏపీపీఎస్సీ గ్రూప్ 1,2,4 తోపాటు ఎగ్జిక్యూటివ్ ,నాన్ ఎడ్యుకేట్, ఇంజనీరింగ్ , పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ కళాశాల అధ్యాపకులు విశ్వవిద్యాలయ అధ్యాపకులు , వంటి ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయడం లేదు. కావున ఈ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రాథమిక పరీక్ష లో అర్హత సాధించిన పోలీస్ కానిస్టేబుల్,ఎస్ఐ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని, పశు సంవర్ధక శాఖా లోని అనిమల్ హస్బండరి అసిస్టెంట్స్ ఉద్యోగాలు భర్తీ చేయాలని ,ఏపీపీఎస్సీ గ్రూప్ 1,2, మరియు 4 తోపాటు వివిధ శాఖల లోని ఖాళీలను భర్తీ చేయాలని ,మెగా డీఎస్సీ విడుదల చేసి ఖాళీగా ఉన్న 55 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలూ భర్తీ చేయాలి ,గ్రామ వార్డు సచివాలయాలలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని,కళాశాలల మరియు విశ్వవిద్యాలయ అధ్యాపక ఉద్యోగాలు భర్తీ చేయాలని,వివిధ శాఖలలోని ఇంజనీరింగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని,ప్రాథమిక (ప్రిలిమ్స్) ప్రధాన (మెయిన్స్ ) పరీక్ష విధానం రద్దుచేసి ఒకే పరీక్ష నిర్వహించాలి ,నెగిటివ్ మార్క్ లు పెట్టవద్దనీ ,ఏపీపీఎస్సీ మరియు ఇతర ఉద్యోగ నియామక పరీక్షల ప్రశ్న పత్రాలు తెలుగును ప్రామాణికం చేసుకొని తయారు చేయాలి



,వయోపరిమితి 45 సంవత్సరాలకు పెంచాలి, ప్రతి జిల్లాలో ప్రభుత్వ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నరు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పలు జిల్లాలలో నిరుద్యోగ భేరి యువభేరీలు నిర్వహించి నిరుద్యోగులను నమ్మబలికి వారి ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చి నేడు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మాట తప్పను మడమ తిప్పను నేను ఉన్నాను నేను విన్నాను అని చెప్పి నేడు అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి చెవులు ఉండి వినలేని పద్ధతిలో నిరుద్యోగులకు కనీసం కలిసే అవకాశం కూడా ఇవ్వకుండా చిన్నచూపు చూస్తున్నారని ఉద్యోగాలు భర్తీ చేయకుంటే ఏ నిరుద్యోగులు అయితే నిన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించారు అదే నిరుద్యోగులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గోరి కడతారని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ నాగేశ్వరరావు గారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, కర్నూల్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య బిసన్న జిల్లా సమితి సభ్యులు రమేష్, అనుమేశు పెద్దయ్య, శేషన్న, రాజు,దస్తగిరి వినోదు, చిరంజీవి, కర్నూల్ నగర నాయకులు రామచంద్రుడు, కృష్ణ,హుస్సేన్ భాష,చిన్న, శివ,కుమార్ రాజా, మౌలాలి, నబి, బాలకృష్ణ, సయ్యద్, కాసిం, చంద్రుడు నిరుద్యోగులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు.. నగదు స్వాధీనం



ఆళ్ళగడ్డ ప్రతినిధి జులై 6 విభారె న్యూస్:- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏటీఎం కార్డును మార్పిడి చేసి నల్లగట్ల గ్రామానికి చెందిన సుబ్బగురప్ప అనే వ్యక్తికి చెందిన 60,500 రూపాయలు డ్రా చేసుకున్న వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ నల్లగట్ల గ్రామానికి చెందిన శూలం సుబ్బ గురప్ప అనే వ్యక్తి మే నెల 11వ తేదీన ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న స్టేట్ బ్యాంక్ ఎటిఎం లో డబ్బులు తీసుకుంటూ ఉండగా మహారాష్ట్ర సనీగ్లి జిల్లా ఖానాపూర్ తాలూకా చంద్రసేన నగర్ కు చెందిన శంభాజీ గోవిందు అనే వ్యక్తి సుబ్బ గురప్పకు ఏటీఎం వద్ద మాయ మాటలు చెప్పి అతని పిన్ నెంబర్ ను గమనించి నకిలీ ఏటీఎం ను గురప్పకు ఇచ్చి గుర్రప్ప ఏటీఎం ను తీసుకొని వెళ్ళిపోయి అతని అకౌంట్లో నుంచి మూడు దఫాలుగా 60,500 నగదును విత్ డ్రా చేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ విషయంపై ఈనెల 4వ తేదీన బాధితుడు టౌన్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారన్నారు.. అందిన ఫిర్యాదు మేరకు టౌన్ సిఐ రమేష్ బాబు కేసు నమోదు చేశారన్నారు.. సీఐ రమేష్ బాబు విచారణలో భాగంగా ఏటీఎం కార్డు మార్పిడి చేయు వ్యక్తుల మీద నిఘా ఉంచి వారి గురించిన సమాచారం మేరకు గురువారం సంబాజీ గోవింద్ అనే వ్యక్తి పట్టణంలో అనుమానస్పదంగా తిరుగుతుంటే పట్టుకొని అతనిని విచారించి అతని వద్ద నుండి 60,500 నగదు, హీరో హోండా మోటార్ సైకిల్ ,సెల్ ఫోను, ఏటీఎం కార్డు, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. ముద్దాయిని రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయి ఆచూకీ కనిపెట్టడంలో కృషిచేసిన హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మదార్ వలి లను డి.ఎస్.పి అభినందించారు. సైబర్ క్రైమ్ లు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో సిఐ రమేష్ బాబు , టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్తు షాక్ గుర్రై యువకుడు మృతి

రుద్రవరం మండల జులై 6 విభారె న్యూస్:-మండలం లోనిహరి నగరం గ్రామం సమీపములో గురువారం ఉదయం విద్యుత్ షాక్ తో రాజేష్ ( 21) అనే యువకుడు మృతి చెందినట్లు ఏ ఎస్ ఐ రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు గోవిందపల్లి గ్రామానికి చెందిన రాజేష్ ను హరినగరం సమీపంలో ఉన్న తెలుగంగ 24వ కాలువ మరమ్మత్తుల పనులు ఇటీవల జరిగాయన్నారు. వాటిని కొలతలు వేయించేందుకు సంబంధిత కాంట్రాక్టర్ రాజేష్ మరి కొంతమందిని అక్కడికి పంపి కొలతలు వేయించారన్నారు. కొలతలు వేసి కాలువలో నుంచిబయటకు కాలువపై వస్తుండగా కొలతలు వేసే లెవలింగ్ స్టాఫ్ పైకికర్రను చేతపట్టుకుని వస్తున్న సమయంలో కట్టపై ఉన్న విద్యుత్ తీగల కు కర్ర తగిలిందన్నారు. దీంతో వెంటనే విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డారన్నారు. వెంటనే అక్కడ కొలతలు వేసే మరి కొంతమంది అతన్ని చికిత్స నిమిత్తము ఆళ్లగడ్డలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుని తండ్రి చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190